1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
సోమవారం | సెప్టెంబర్ 18, 2023 | www.navatelangana.com

బీఆర్‌ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ- దేవరకొండ



ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ సర్కార్ పాలన కొనసాగిస్తుందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చందంపేట మండలం గగిళ్ళపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నుంచి 50మంది ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ముత్యాల సర్వయ్య, స్థానిక సర్పంచ్ గంగిడి కొండల్‌రెడ్డి, బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, రమావత్ మోహన్ కృష్ణ, గోసుల అనంతగిరి, బుయ్యా మహేష్, బొడ్డుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

యాదవ సంఘం అధ్యక్షులుగా పంకెర్ల ఐలయ్య

నవతెలంగాణ-చండూరు



యాదవ సంఘం గట్టుప్పల మండల అధ్యక్షులుగా షేర్‌గూడెం గ్రామానికి చెందిన పంకెర్ల ఐలయ్య, ప్రధాన కార్యదర్శిగా నల్లవెల్లి రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మేకల యాదయ్య ఆదేశాల మేరకు ఆ సంఘం నియోజకవర్గం అధ్యక్షులు బట్టు జగన్‌యాదవ్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవ సంఘం అభివృద్ధికి, బలుపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ముత్యాలు లింగయ్య, మత్తు లింగయ్య, సుధాకర్, నగేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

సాయుధ పోరాటానికి కమ్యూనిస్టులే వారసులు

- ఆనాడు బీజేపీ, బీఆర్‌ఎస్‌లు లేవు
- కాంగ్రెస్ తెలంగాణకు ద్రోహం చేసింది
- ఓట్ల కోసమే సాయుధ పోరాటాన్ని వాడుకుంటున్నారు
- వాస్తవాలకు తెలిపేందుకే వారోత్సవాలు
- జాతీయ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ


మిర్యాలగూడ

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి కమ్యూనిస్టులే నిజమైన వారసులని అఖిల భారత కిసాన్ సంగ్ జాతీయ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి అన్నారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ముగింపు సందర్భంగా ఆదివారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. హనుమాన్ పేట ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి రాజీవ్ చౌక్ మీదుగా ప్రదర్శన చేశారు. అనంతరం అనుదితి ఫంక్షన్ హాల్‌లో సభ నిర్వహించారు. సభా సందర్భంగా ప్రజానాట్యమండలి కళాకారులు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి భుక్తి వెట్టిచాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో సాయుధ పోరాటం సాగిందన్నారు. నైజాం నవాబును తరిమికొట్టేందుకు ఎంతోమంది సామాన్యులు మట్టి మనుషులు సాయిదలుగా మారి వీరోచిత పోరాటాలు నిర్వహించారన్నారు. ఆనాడు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు లేవని గుర్తు చేశారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ఏలుతున్న నైజాం నవాబులను ఎదుర్కోవడానికి సాహసం చేయలేదన్నారు. పైగా తెలంగాణ ప్రజలకు ద్రోహం చేశారని గుర్తు చేశారు. దేశానికి స్వతంత్రం వచ్చిన తెలంగాణకు స్వాతంత్రం రాలేదని నైజాం నవాబు పాలనలో తెలంగాణ ప్రజలు అన్యాయానికి గురయ్యారని చెప్పారు. నైజాంకు వ్యతిరేకంగా మట్టి మనుషులు కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో పోరాటం చేశారని నిజమైన హక్కు కమ్యూనిస్టులకే దక్కుతుందని చెప్పారు. ఆర్థిక రాజకీయ సామాజికపరంగా కుల మతాలకతీతంగా ఈ పోరాటం సాగిందన్నారు. కానీ నేడు బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఓట్ల కోసం సాయుధ పోరాటాన్ని వాడుకుంటున్నారని విమర్శించారు. ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. సాయుధ పోరాటానికి ప్రస్తుత ఆ పార్టీలకు సంబంధం లేదని తేల్చి చెప్పారు. వాస్తవాలను ప్రజలకు చెప్పేందుకే కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సభలు సమావేశాలు వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ నైజం నవాబులు భూస్వాములు రజాకార్లు పెద్ద ఎత్తున భూములను తన ఆధీనంలో ఉంచుకొని ప్రజలపై పెత్తనం చేశారని అనేక అరాచకాలు సృష్టించారన్నారు నైజాం నవాబుల ఆగడాలని అరికట్టేందుకు కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సాగిందన్నారు. రక్షణ కౌలు చట్టం అమలు చేసేందుకు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేశామన్నారు. నిస్వార్థంగా సాగిన ఈ పోరాటంలో వేలాదిమంది అసువులు బాసారని తెలిపారు. నాటి పోరాటం ప్రపంచవ్యాప్తంగా ప్రచారం సాగిందని చెప్పారు. 12 మందికి ఉరిశిక్ష వేసిన సంఘటన ప్రపంచాన్ని కలిసి వేసిందని తెలంగాణ ప్రజల ఆకాంక్షను దృష్టిలో ఉంచుకొని ఆ 12 మందిపై ఉరిశిక్షను యావత్ జీవకారాగార శిక్షగా అప్పటి రాష్ట్రపతి మార్చారని గుర్తు చేశారు. సాయుధ పోరాటానికి నిజమైన వారసత్వం కమ్యూనిస్టులకే ఉంటుందని దాని స్ఫూర్తిగా తీసుకొని నేటి పాలకులపై పోరాటాలు సాగించాలని పిలుపునిచ్చారు. దేశానికి రాష్ట్రానికి కమ్యూనిస్టులు ఎంతో అవసరమని చెప్పారు. పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే, అందరికీ సమాన న్యాయం కలగాలంటే కమ్యూనిస్టులు చట్టసభల్లో ఉండాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు అర్థం చేసుకుంటున్నారని, రాబోయే ఎన్నికల్లో వారిని ఓడించి బుద్ధి చెప్తారని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు చైతన్యవంతులై ప్రజా సంక్షేమం కోరే కమ్యూనిస్టు పార్టీలను ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం తెలంగాణ సాయుధ పోరాట యోధులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మెన్ సీడీ రవికుమార్, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు మూడవత్ రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, రేమిడాల పరుశురాములు, పోలే బోయిన వరలక్ష్మి, వినోద్ నాయక్, తిరుపతి రామ్మూర్తి శశిధర్ రెడ్డి, పాదూరి గోవర్ధన, రొండి శ్రీనివాస్, జటంగి సైదులు, ఊర్మిళ, చేనగాని యాదగిరి, పల్లా బిక్షం, పిల్లుట్ల సైదులు, వాడపల్లి రమేష్, మాధవ రెడ్డి, దేశిరం నాయక్,అరుణ, తదితరులు పాల్గొన్నారు.


మిర్యాలగూడ


నకిరేకల్

కమ్యూనిస్టులే వీర తెలంగాణ పోరాట వారసులు
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి

నకిరేకల్: కమ్యూనిస్టులే వీర తెలంగాణ పోరాట వారసులని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక నర్ర రాఘవరెడ్డి భవనంలో వీర తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా అమరవీరుల ఫోటోలకు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం సాయుధ పోరాట యోధుడి సతీమణి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1946 నుండి 1951 వరకు వీర తెలంగాణ సాయుధ పోరాటాలు కొనసాగినట్లు తెలిపారు. ఆ పోరాటంలో 4,000 మంది అమరులయ్యారని పేర్కొన్నారు. ఫలితంగా పదివేల ఎకరాల భూమి పేద రైతులకు పంపిణీ చేశారన్నారు. ఈ పోరాటంలో విసునూరు దొర దేశముఖ రామచంద్రరెడ్డి ఆగడాలకు ఎదురొడ్డి పోరాడిన ఘనత చాకలి అయిలమ్మదని పేర్కొన్నారు. భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాట కాల్పులలో మరణించిన తొలి అమరుడు కడవెండి గ్రామానికి చెందిన దొడ్డి కొమరయ్య అని కొనియాడారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో మహిళల పాత్ర చాలా గొప్పదని కొనియాడారు. నేటితరం యువత సాయుధ పోరాట స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని అన్నారు. సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు, టౌన్ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, కేతపల్లి కార్యదర్శి లూర్దు మారయ్య, పార్టీ సీనియర్ నాయకులు బచ్చుపల్లి ప్రకాశరావు, మండల, టౌన్ కమిటీ సభ్యులు కొప్పుల అంజయ్య, చెన్నబోయిన నాగమణి, యార్కలి అంజయ్య, బహురోజి ఇందిరా, ఒంటెపాక కృష్ణ, ఏర్పుల తాజేశ్వర్, పన్నాల శశికళ, గింజల లక్ష్మి, సాబాదు బిక్షంరెడ్డి, ఆదిమల్ల సుధీర్, పరమేష్, మర్రి బక్కయ్య పాల్గొన్నారు.

కేతేపల్లి : చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా ఆదివారం కేతేపల్లి మండలంలోని కాసన్కొడు బొప్పారం గ్రామాల్లో తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రాణాలు అర్పించిన పసునూరు వెంకటరెడ్డి స్థూపం వద్ద అతనితోపాటు సాయుధ పోరాటంలో ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి సభ నిర్వహించారు. ఈ సభలో ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లాడారు. అనంతరం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు, రాచకొండ వెంకన్న, మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కోట లింగయ్య శ్రీను చెరుకు సత్తయ్య గుండ గాని భాగ్యమ్మ గోలి ఎల్లయ్య వీరబోయిన సాదయ్య అల్లి ప్రభాకర్ కర్ర బాలయ్య చౌగోనినాగయ్య అవ్వారి కిరణ్ కుమార్ సుధీర్ నాయకులు వెంకన్న సత్తయ్య లింగయ్య మల్లయ్య మొదలగు వారు పాల్గొన్నారు.


కేతెపల్లి


నార్కట్‌పల్లి

సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తే పుట్టగతులు


చిట్యాలటౌన్

ఉండవు : తుమ్మల వీరారెడ్డి

నార్కట్‌పల్లి : వీర తెలంగాణ సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తే పుట్టగతులు లేకుండా పోతారని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి హెచ్చరించారు. వీర తెలంగాణ సాయుధ పోరాటా వారోత్సవాల ముగింపులో భాగంగా ఆదివారం మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో ఆ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎల్లారెడ్డిగూడెం గ్రామం షేర్బావి గూడెం, కొండపాక గూడెం, చౌడంపల్లి, ఎనుగుల దోరీ, నార్కట్ పల్లి, గోపులాయపల్లి , ఔరవాణి గ్రామాల్లో జరిగిన ద్విచక్ర వాహనాల ర్యాలీని జండా ఊపి ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్సార్ వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ కల్లూరీ యాదగిరి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న, మండల కమిటీ సభ్యులు. దండు రవి, కొప్పు శ్రవణ్, ఆమనగంటి ఐలయ్య, కల్లూరి కంఠ మహేశ్వరం, శంకర్‌రెడ్డి, నన్నేసాబ్, పంగ బిక్షం, దండు నాగరాజు, నరేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.


నల్లగొండ కలెక్టరేట్

చిట్యాలటౌన్ : భూమి, భుక్తి, పేదల విముక్తి కోసం పోరాటాలు చేసింది కమ్యూనిస్టులేనని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవం సందర్భంగా చిట్యాల మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన జెండా ఆవిష్కరణ, ర్యాలీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని ముస్లీం నవాబు నిజాంపై హిందువులు చేసిన దాడిగా చిత్రీకరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దున్నే వాడిదే భూమి, గీసే వాడిదే చెట్టు... అనే నినాదంతో జరిగిన పోరాటం ఫలితంగా 10 లక్షల ఎకరాల భూమిని పంచి, 4వేల మృతవీరుల ప్రాణ త్యాగంతో జరిపిన మహత్తర పోరాటమే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటమని తెలిపారు. దొరలు, భూస్వాములు చేసే దోపిడీలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు పెద్ద ఎత్తున పేదలని సమీకరించి గడీలను పగులగొట్టి ధాన్యంను పంపిణీ చేశారని చెప్పారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఎర్ర జెండాను వీరారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ, రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, పార్టీ మండల నాయకులు నారబోయిన శ్రీనివాసులు, శీలా రాజయ్య, రుద్రారపు పెద్దులు, ఐతరాజు నర్సింహా, బొబ్బిలి సుధాకర్‌రెడ్డి, మేడి సుగుణమ్మ ఐతరాజు యాదయ్య, దేశగోని లింగస్వామి, కోనేటి రాములు, లోడె విష్ణుమూర్తి,పేర్వారం రాములు, స్వామి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


చిట్యాల

చిట్యాల : బాంచన్ దొరా...నీ కాళ్ళ మొక్కుతా.....అనే. బడుగు జీవుల లచేత బంధూకులు పుట్టించిన ఘనత తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటంలో కమ్యూనిస్టులకే ఉన్నదని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్‌లు అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం సీపీఐ(ఎం) చిట్యాల మండల కమిటీ ఆధ్వర్యంలో సైకిల్ మోటార్ల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో నిర్వహించిన సభల్లో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా మండలంలోని వనిపాకల, వట్టి మర్తి , ఉరుమడ్ల,చిన్నకాపర్తి, పిట్టంపల్లి, వెలిమినేడు, గుండ్రాంపల్లి గ్రామాలలో ర్యాలీగా వెళ్లి అమరజీవి గుత్తా సీతారాం రెడ్డి, పైళ్ళ మల్లారెడ్డి, పెద్దగోని బాలయ్య, మేడి రాములు, మామిడి పెద్ద బుగ్గయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఆయా గ్రామాలలో సీపీఐ(ఎం) జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ, రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, పార్టీ మండల నాయకులు నారబోయిన శ్రీనివాసులు, ఐతరాజు నర్సింహా, కత్తుల లింగస్వామి, రుద్రారపు పెద్దులు, మెట్టు నర్సింహా, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, కల్లూరి కుమార స్వామి, మేడి సుగుణమ్మ, గుడిసె లక్ష్మీనారాయణ, నెలికంటి నర్సింహా, ఎండీ.జహంగీర్, దేశబోయిన లింగస్వామి, రుద్రవరం మహేష్, కోనేటి రాములు, లోడె విష్ణుమూర్తి,రూపని ఇద్దయ్య, పేర్వారం రాములు , మేడి పాపయ్య, బూరుగు శ్రీను, కత్తుల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ కలెక్టరేట్ : నాటి నైజం రాజరిక పాలనలో భూస్వాములు, జమిందారులు, దేశ్ ముఖ్ ఆగడాలను ఎదిరించి వెట్టి చాకిరి నుండి ప్రజల్ని విముక్తి చేసింది ఎర్రజెండా మాత్రమేనని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున అన్నారు. శనివారం రాత్రి అప్పాజీపేట గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు ఎరబోతు రామిరెడ్డి స్తూపానికి నివాళులర్పించి డప్పుల దరువులతో ప్రదర్శన నిర్వహించి గ్రామపంచాయతీ వద్ద బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హశం, పార్టీ మండల కార్యదర్శి నలుపరాజు సైదులు, మండల కమిటీ సభ్యులు పోలే సత్యనారాయణ, కుడతాలా బుపాలు, కట్టా అంజయ్య పందుల బిక్షం, పోలే ఎల్లయ్య పార్టీ శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు.

ఆనాటి త్యాగఫలమే నేటి తెలంగాణ అభివృద్ధికి నాంది

- శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



నేడు ఈ స్వేచ్ఛ, స్వాతంత్ర్యం సొంతం కావడానికి ఎంతో మంది ఈ గడ్డ మీద అసమాన త్యాగాలు చేశారు. ఆనాటి త్యాగాల ఫలితమే నేటి తెలంగాణా అభివృద్ధికి నాంది పలికిందని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం తెలంగాణ జాతీయ సమైక్య దినోత్సవం వేడుకలు నల్లగొండ జిల్లాలో ఘనంగా నిర్వహించారు. పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీస్ గౌరవ వందన స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీచైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి, శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి, రవీంద్ర కుమార్, నోముల భగత్, ఎస్.భాస్కర్ రావు, మున్సిపల్ చైర్మెన్ ఎం.సైదిరెడ్డి, జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్, ఎస్పీ అపూర్వరావు, అదనపు కలెక్టర్‌లు హేమంత్ కేశవ్ పాటిల్, జె.శ్రీనివాస్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్‌లో...

జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జెడ్పీ చైర్మెన్ బండ నరేందర్ రెడ్డి జాతీయ పతాకన్నా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ ఇరిగి పెద్దులు, గ్రంథాలయ చైర్మెన్ రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి, ముఖ్య కార్యనిర్వాహణాధికారి ప్రేమ కిరణ్‌రెడ్డి, ముఖ్య కార్యనిర్వాహక ఇంజనీర్ తిరుపతయ్య, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ నాగయ్య, ముజిబుద్దీన్, మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పు రాంబాబు, మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం ముఖ్య కార్యదర్శి నరేందర్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా కలెక్టరేట్‌లో....

తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ ఆవిష్కరించి పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్‌లు హేమంత్ కేశవ్ పాటిల్, జె.శ్రీనివాస్, జిల్లా అధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

'ఉద్యమకారుల త్యాగం మరువలేనిది'

నవతెలంగాణ-చిట్యాలటౌన్



ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో తెలంగాణ ఉద్యమకారులు చేసిన త్యాగం తెలంగాణ ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటరని, ఉద్యమకారులకు సమాజంలో ప్రత్యేక గౌరవం, గుర్తింపు ఉంటుందని తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కూనూరు సంజయ్ దాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం చిట్యాల పట్టణంలోని బాల నరసింహ స్వామి దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి జగదీశ్‌రెడ్డి పిలుపుమేరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అనేకమంది తెలంగాణ ఉద్యమకారులు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చేసిన త్యాగం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. త్వరలోనే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం పెద్ద ఎత్తున చేపడతామని ఉద్యమకారులు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఉద్యమ కారుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ను, జిల్లా పరిషత్ చైర్మన్ బండనరేందర్ రెడ్డిని తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆహ్వానించాలని సమావేశం తీర్మానించిందని తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కోల్లోజు శ్రీనివాస్, జోగ్ అశోక్, మేడి రవీందర్, గోపగోని నరసింహ గౌడ్, బండారు శంకరయ్య కూనూరు శంకర్ గౌడ్, వెల్దుర్తి రాజు, చికిలంమెట్ల మెహర్ బాబు, ఎస్.కె జమాల్, జోగు లింగస్వామి, పాలకురి అనంతయ్యగౌడ్, ఓర్సు వెంకటేశ్వర్లు, బొంబాయి నరసింహా, ఉయ్యాల వెంకన్న,బింగి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

సమరసత సాహితీ పురస్కారం పొందిన డాక్టర్ ఉప్పల పద్మ

నవతెలంగాణ-మిర్యాలగూడ



ప్రముఖ సాహితీవేత్తలైన గుర్రం జాషువా, బోయి భీమన్న, దున్న ఇద్దాసు, చిలకమర్తి లక్ష్మీనరసింహారావు జయంతుల సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయిలో సామాజిక సమరసత వేదిక నల్లగొండ విభాగ్ జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా డాక్టర్ ఉప్పల పద్మ సాహితీ సేవ, బహుముఖీనమైన సేవలు గుర్తించి సమరసత సాహితీ పురస్కారం ప్రదానం చేశారు. భువనగిరి హోటల్ వివేరా సమావేశ ప్రాంగణంలో నిర్వహించిన ఈ సభలో సమసమాజ నిర్మాణమే ధ్యేయంగా కవులు రచనలు చేయాలని ప్రధాన వక్త జాతీయ సాహిత్య పరిషత్ ఉపాధ్యక్షులు వడ్లూరి ఆంజనేయరావు తెలిపారు. మహా కవులు అందించిన స్ఫూర్తిపథంలో ప్రతి ఒక్కరూ నడవాలని నల్లగొండ సమరసత వేదిక కోకన్వీనర్ బండిరాజు శంకర్ వ్యాఖ్యానించారు. డా.ఉప్పల పద్మతో పాటు డా.చింత ముత్యాల్ రావు, యాదాద్రి జిల్లా, సూర్యాపేట జిల్లాల నుండి డాక్టర్ మండల స్వామి, శీల అవిలేనులు అభినందన జ్ఞాపిక, నగదు పురస్కారాన్ని అందుకున్నారు. డాక్టర్ పోరెడ్డి రంగయ్య యాదాద్రి జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు సమన్వయల్లో జరిగిన ఈ కార్యక్రమానికి వివేరా హోటల్స్ అధినేత సద్ది వెంకటరెడ్డి, ప్రముఖ కవి పెసర లింగారెడ్డి, ఉప్పలయ్య, మర్రి జయశ్రీ, వల్లాల విజయలక్ష్మి మొదలగు కవులు పాల్గొన్నారు.

కోర్టు భవన నిర్మాణంను పరిశీలించిన హైకోర్టు న్యాయమూర్తులు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



జిల్లా కోర్టు ప్రాంగణంలో నిర్మిస్తున్న నాలుగు కోర్టు హాల్‌ల భవన నిర్మాణ పనులను హైకోర్టు న్యాయ మూర్తులు టీ.వినోద్ కుమార్, లక్ష్మణ్, జిల్లా ఫోర్ట్ పోలియో న్యాయ మూర్తి, శ్రీ సుధాలు పరిశీలించారు. .ఆదివారం జిల్లా కోర్టు సందర్శనకు వచ్చిన హైకోర్టు న్యాయ మూర్తులకు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి నాగ రాజు, అదనపు న్యాయ మూర్తులు, జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్, ఎస్పీ అపూర్వరావులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కోర్టు సముదాయంలో నిర్మిస్తున్న నాలుగు కోర్టు హాల్స్ బిల్డింగ్ నిర్మాణ పనులను పరిశీలించి చర్చించారు. ఆర్ అండ్ బీ అధికారులు బిల్డింగ్ నిర్మాణ పనులను పూర్తి చేసి, ప్రహరీ గోడల నిర్మాణం చేపట్టాలని సూచించారు. అదే విధంగా పార్కింగ్ కోసం ఏర్పాట్లు చేయాలన్నారు. కోర్టు ప్రాంగణంలో పారిశుధ్య చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. అనంతరం కోర్టు ప్రాంగణంలో హైకోర్టు న్యాయ మూర్తులు, జిల్లా ప్రధాన న్యాయ మూర్తి, అదనపు న్యాయ మూర్తులు, జిల్లా కలెక్టర్, ఎస్పీ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు రిజిస్ట్రార్ ఎన్.నర్సింగరావు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి నాగరాజు, అదనపు జడ్జిలు జయరాజు, తిరుపతి, సంపూర్ణ, ఆనంద్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేతి రఘుపతి, న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మాంతంగి వీరబాబు, ఆర్ అండ్ బి అధికారులు, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్


నల్లగొండ కలెక్టరేట్

అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్‌ని పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాలు రూ.26 వేలు ఇవ్వాలని, అదనపు పని భారాన్ని తగ్గించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. ఆదివారం అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మె 7వ రోజు కొనసాగింది. కండ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రం లో పని చేస్తున్న అంగన్వాడీ సమస్యలపై పరిష్కారానికి సమ్మె చేస్తున్న సంఘాలతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరించి సమ్మె విరమణ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పోలే సత్యనారాయణ, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కే.విజయలక్ష్మి, నల్లగొండ ప్రాజెక్టు నాయకురాలు పాదూరి లక్ష్మి ప్రకృతాంబ, మణిరూప, కళ్యాణి, రేణుక ప్రమీల ,వాణి నాగమణి, యాదమ్మ, సముద్రమ్మ , జ్యోతి, సరితా, సునీత,తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : అంగన్‌వాడీ టీచర్లు ఆయాలు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన సమ్మె ఆదివారం నాటికి ఏడో రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట చేపడుతున్న ధర్నాలలో నల్ల రిబ్బన్లు కళ్లకు కట్టుకొని వినూత్నంగా ధర్నా చేశారు. ఏఐటీయూసీ మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి ఎండి.సయ్యద్ సంపూర్ణ మద్దతు ప్రకటించి మాట్లాడారు.

దేవరకొండ : అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డిప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం దేవరకొండలో నిర్వహించిన అంగన్వాడీల ఎడవ రోజు సమ్మెలో ఒంటి కాలిమీద నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా దేవేందర్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ జిల్లాఅధ్యక్షురాలు రాధిక, మమత, జయ, నాగమణి, అరుణ, సుజాత, మనేమ్మ సునంద, స్వప్న, శారద, గోపిక తదితరులు పాల్గొన్నారు.

'28 నుండి నిరవధిక సమ్మెలోకి'

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



మధ్యాహ్న భోజన పథకం కార్మికులు ఈనెల 28వ తేదీ నుంచి నిరవధిక సమ్మెలోకి వెళ్తున్నట్లు తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం (సీఐటీయూ) జిల్లా కార్యదర్శి పోలే సత్యనారాయణ తెలిపారు. శనివారం అదనపు కలెక్టర్ శ్రీనివాస్, అదనపు విద్యాధికారులకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఐటీయూ అనేక పోరాటాల ఫలితంగా గౌరవ ముఖ్యమంత్రి 2022 మార్చి 15న మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ఇప్పుడు ఇస్తున్న వేతనంకు అదనంగా 2000 వేతనం పెంచుతున్నట్లు ప్రకటించారు. జీవో నెంబర్ ఎంఎస్ 8 విడుదల చేశారు. కానీ నేటికీ అవి అమలు కాలేదని వెంటనే మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించి పెండింగ్ వేతనాలు, బిల్లులను విడుదల చేయాలని, పెంచిన గౌరవ వేతనానికి బడ్జెట్ విడుదల చేయాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఈనెల 28వ తేదీ నుంచి జిల్లాలో ఉన్న అన్ని పాఠశాలలో వంట బంధు చేసి నిరవధిక సమ్మెలోకి వెళ్ళనున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పోలగోని యాదమ్మ, మేడి సైదులు, యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి అనురాధ, నాయకులు ఇండ్ల రేణుక, చెరుపల్లి సత్తెమ్మ, జాకటి లక్ష్మి, కోయగుర పద్మ తదితరులు పాల్గొన్నారు.

వెంపటి గ్రామానికి స్వచ్ఛసర్వేక్షన్ అవార్డు



నవతెలంగాణ-తుంగతుర్తి

రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లెప్రగతి కార్యక్రమంలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన 15 గ్రామ పంచాయతీల సర్పంచులకు మరియు కార్యదర్శులకు ఆదివారం జిల్లా కేంద్రంలో మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డి స్వచ్ఛసర్వేక్షన్ గ్రామీణ్-2023 అవార్డులను ప్రదానం చేశారు. మండల పరిధిలోని వెంపటి గ్రామ సర్పంచ్ అబ్బగాని పద్మ సత్యనారాయణ గౌడ్ అవార్డు అందుకున్నారు. అన్నారు. ఇంకుడు గుంతలు, మరుగుదొడ్ల వినియోగం తదితర అంశాలను పరిశీలించి అవార్డుల ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంకట్ రామ్, అడిషనల్ కలెక్టర్ ప్రియాంక, డీఆర్డీఏ పీడీ కిరణ్ కుమార్, ఎంపీడీవో భీమ్ సింగ్ నాయక్ ఉన్నారు.

విఘ్నాలను అధిగమించండి



- రాష్ట్ర ప్రజలకు మంత్రి జగదీష్ రెడ్డి వినాయక చవితి శుభాకాంక్షలు

నవతెలంగాణ-సూర్యాపేట

వినాయక చవితి సందర్భంగా ప్రజలంతా విఘ్నాలను అధిగమించాలని వినాయక పూజలు జరుపుకోబోతున్న రాష్ట్ర ప్రజలకు రాష్ట్రవిద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడారు. జ్ఞానం, లక్ష్య సాధన, నైతిక విలువలు, ప్రకృతి పరిరక్షణ వంటి సుగుణాలను వినాయక చవితి పండుగ మనకు నేర్పుతుందన్నారు. ఈ గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రజలందరూ.. శాంతి సౌభ్రాతృత్వాలు వెల్లి విరిసేలా, ఆనందంతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. తలపెట్టిన కార్యాలు నిర్విఘ్నంగా కొనసాగేలా, సుఖశాంతులతో జీవించేలా, రాష్ట్ర ప్రజలందరికీ ఆ ఏకదంతుని దీవెనలు అందాలని మంత్రి ప్రార్థించారు.

పరగణా అమరవీరుల త్యాగాలు మరువలేనివి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మీ

నవతెలంగాణ-మునగాల

తెలంగాణ సాయుధ పోరాటంలో మునగాల పరగణా అమర వీరుల త్యాగాలు మరువలేనివని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మీ అన్నారు. ఆదివారం మండలంలోని జగన్నాథపురం గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల వారోత్సవాల ముగింపు సభను పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు అధ్యక్షతన నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు మహా త్తర పోరాటం లో దొడ్డి కొమరయ్య మొదలుకొని పరగణా నుంచి కేశబోయిన ముత్తయ్య, సీమ గురవయ్య, యంగలి పాపయ్య, వరకు వేలాది మంది ప్రాణా లు అర్పించారని గుర్తుచేశారు. పది లక్ష ల ఎకరాల భూమిని నిరు పేదలకు పం చిన చరిత్ర కమ్యూనిస్టులకే దక్కింద న్నారు. తెలంగాణా సాయుధ పోరాటా నికి సంబంధం లేని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు తప్పుడు వాదనలు చేస్తున్నాయని విమర్శించారు. అంతకుముందు అ మర వీరుల స్థూపాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ మట్టి పెళ్లి సైదులు జిల్లా కమిటీ సభ్యులు బె ల్లంకొండ సత్యనారాయణ, మిట్టగణు పుల ముత్యాలు,



పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య, కార్యవర్గ సభ్యులు షేక్ సైదా, వీరబోయిన వెంకన్న, జూలకంటి కొండారెడ్డి, విజయలక్ష్మి, స్వరాజ్యం, దేశిరెడ్డి స్టాలిన్ రెడ్డి, చిలుకూరు మండల కార్యదర్శి నాగటి రాములు, వెంకటాద్రి, సతీష్, సింగిల్ విండో డైరెక్ట ర్ వెంపటి వీరబ్రహ్మం, మహిళా సంఘం శాఖ కార్యదర్శి షేక్ ఖాజాబీ, శాఖ కార్య దర్శి భూతం వెంకన్న, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్, షేక్ ఖాదర్, చీమ శ్రీను, నీలారపు కొమరయ్య, తదితరులు పాల్గొన్నారు.

రైతాంగ పోరాట స్ఫూర్తితో ఉద్యమాలు నిర్మిస్తాం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవ తెలంగాణ-సూర్యాపేట రూరల్



వీర తెలంగాణ రైతాంగ పోరాట అమరవీల స్ఫూర్తితో ఉద్యమించాలనిసిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి అన్నారు.ఆదివారం సూర్యాపేట మండల పరిధిలోని బాలెంల గ్రామంలో నాటి పోరాటంలో అమరులైన అమరవీరుల స్థూపాలను సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్థానాలలో జమీందారుల దోపిడీ దౌర్జన్యాలు ఎక్కువైన సందర్భంలో రైతులు పండించిన పంటలకు శిస్తు చెల్లించలేక భూములు వదులుకొని పారిపోయేవారని, జమీందారులు క్రూర నిర్బంధం అమలు చేశారని అట్టి దౌర్జన్యాలను కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో రైతులు కూలీలంతా తిరగబడి చేతికి అందిన ఆయుధంతో జమీందారులను జాగిర్దారులను నిజాముస్కర్లను తరిమికొట్టారనిఅన్నారు. నాడు జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో బాలే%శీ%ల గ్రామం నిర్వహించిన పాత్ర మరువలేందన్నారు. ఈ గ్రామంలో 11 మంది నాడు జరిగిన పోరాటంలోఅమరులు అయ్యారని అన్నారు. ఇదే సందర్భంలో పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారని వేల గ్రామాలను విముక్తి చేశారని అన్నారు. ఇట్టి పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ నాయకులు మల్లు స్వరాజ్యం, పుచ్చలపల్లి సుందరయ్య, దొడ్డి కొమరయ్య, చాకలి ఐలమ్మలాంటి అనేకమంది ప్రాణాలకు తెగించి పోరాటంలో నడిపారని అన్నారు. ఈ పోరాటం1946 నుండి1951 వరకు కొనసాగిందని అన్నారు. ఈ విరోచిత పోరాటాన్ని బిజెపి మతోన్మాద శక్తులు తప్పుడు ప్రచారం చేస్తూ రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటున్నారని ఈ వైఖరిని తిప్పి కొట్టాలని భవిష్యత్తులో వీర తెలంగాణ రైతాంగ ఉద్యమ స్ఫూర్తితో సిపిఎం పార్టీ ఉద్యమాలు నిర్మిస్తుందని అట్టి ఉద్యమాల్లో ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కో లిశెట్టి యాదగిరిరావు, మట్టి పెళ్లి సైదులు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేకన బోయిన శేఖర్, మండల కార్యదర్శి మారం చంద్రారెడ్డి, జిల్లా కమిటీ సభ్యురాలు మేకన బోయిన సైదమ్మ,పులుసు సత్యం,చిన్నపంగా నరసయ్య, సిపిఎం సీనియర్ నాయకులుచెరుకు సత్యం,రెడ్డి మోహన్ రెడ్డి,నల్ల మేకల అంజయ్య, దేవరకొండ యాదగిరి,ఆకుల యాదగిరి, బీరెల్లి రామచంద్రారెడ్డి, పబ్బు లింగయ్య, పటేల్ సోమిరెడ్డి, తంతెనపల్లి మధు తదితరులు పాల్గొన్నారు.

తలుపుచాటున ఉండే ప్రాణాలు కాపాడుకున్నాడు

నవతెలంగాణ-మోతె



నిజాం నిరంకుశ పాలనలో నైజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాయుధ పోరాటంలో మండల పరిధిలోని రాఘవపురం గ్రామానికి చెందిన బత్తిని పెంటయ్య ఉద్యమంలో పాల్గొన్నారు. ఆనాడు నైజాం సైన్యాలు గ్రామాన్ని చుట్టుముట్టాయి ఆ సమయంలో పెంటయ్య తలుపుచాటున ఉండి తన ప్రాణాలను దక్కించుకుని బయటపడ్డారు. అనేక పర్యాయాలు ఇంట్లోకి ప్రవేశించి వెతికిన నైజాం పోలీసులకు ఆయన కల్పించలేదు. ఆరోజు రాఘవపురం నామవరం గ్రామాలను నైజాం సర్కార్ పోలీసులు చుట్టుముట్టగా.. దొరికిన వారిని దొరికినట్లు నామవరం నల్ల గుంట చెరువు కట్టమీద ఒక మనిషిని మరో మనిషిని బంధించి ఈత బెత్తాలతో వారిని దండించినట్లు సమాచారం. కొంతమంది కమ్యూనిస్టులను వారి వారి హెూదాను బట్టి తుపాకులతో కాల్చి చంపినట్లు తెలిసింది. ఆరోజు పెంటయ్య దొరికినట్లైతే నైజాం మూకాలు కాల్చి చంపేవారు. తెలంగాణ సాయుధ పోరాటంలో భీమిరెడ్డి దేవులపల్లి వెంకటేశ్వరరావు రాచకొండ రంగయ్య దళములో ఉంటూ తెలంగాణ పోరాట ంలో పనిచేశారు. భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం బడుగు బలహీన వర్గాల పక్షాన పోరాటాలు నిర్వహించారు. నైజాం వ్యతిరేక పోరాటంలో రహస్య జీవితం గడుపుతూ దళాలకు బాంబులు సరఫరా చేసేవారు. ఆ సమయంలోనే ఉమ్మడి రాష్ట్ర కృష్ణాజిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గంలోని పెనుగంచిపోలు దగ్గర వర్షం వస్తుండగా దాచుకున్నారు. పీర్ల కొట్టంలో బాంబులతో పట్టుబడ్డారు ఆ సమయంలో ఆయనను రాజమండ్రి జైలుకు తరలించారు ఆయన అక్కడ జైలు జీవితం గడిపారు ఆయన ఎక్కడున్నా సంగతి కుటుంబీకులు మృతి చెందాడని భావించి భార్య తిరుపతమ్మను గాజులు తీసేసి తల్లి గారి ఇల్లు అయినా ఖమ్మం జిల్లా నాయకునిగూడెం గ్రామానికి పంపిద్దామని ఆయన కుటుంబం అనుకున్నారు కాలం గడుస్తున్న సమయంలో ఆయన సొంత ఊరు అయినా రాఘవపురం గ్రామానికి వచ్చారు. ఆయనకు ఒక కుమార్తె ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు వెంకటేశం మండల నవతెలంగాణ విలేఖరిగా, చిన్న కుమారుడు నాయక్ గూడెం గ్రామంలో ఒక ప్రైవేట్ పాఠశాల నడుపుతున్నారు. 2020 ఆగస్టులో పెంటయ్య మృతి చెందారు.

పెంచిన జీతాలను వెంటనే అమలు చేయాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల



మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ప్రభుత్వం పెంచిన వేతనాలు చెల్లించాలని పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సీఐటీయూ మండల కమిటీ సమావేశం కోదాటి సైదులు అధ్యక్షతన స్థానిక జరిగింది ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ స్కీం వర్కర్లుగా పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు ఈ విద్యా సంవత్సరంలో మార్పు చేసిన ప్రకారం డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ట్రాన్స్ ఫోర్ట్ రంగంలో పని చేస్తున్న ఆటో, లారీ, ట్రాక్టర్ ,జీబు, కారు విభాగాల్లో పని చేస్తున్న కార్మికులందరికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. చట్టబద్ధంగా సమ్మె నోటీసు ఇచ్చి సమ్మె చేస్తున్న అంగనివాడి కార్యకర్తలను జిల్లా అధికారులు వేధించడం సరైనది కాదన్నారు. కార్మికులు తమ సమస్యల పరిష్కారం చేయని సందర్భంలో సమ్మె చేసే హక్కును రాజ్యాంగం కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ నీల రామ్మూర్తి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు నాగేష్ ట్రాన్స్ పోర్ట్ యూనియన్ నాయకులు కాశీ రైస్ మిల్ డ్రైవర్ల యూనియన్ నాయకులు ఆకుల అంజి తదితరులు పాల్గొన్నారు.

'ఆరోగ్యవంతమైన పేటగా మారుస్తాం'

- మంత్రి గుంట కండ్ల జగదీశ్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

సూర్యాపేట జిల్లాను పచ్చదనంతో కూడిన ఆరోగ్యవంతమైన జిల్లాగా మారుస్తానని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంట కండ్ల జగదీశ్ రెడ్డి తెలిపారు. ఆదివారం నూతన కలెక్టరేట్‌లో బెంగళూరుకు చెందిన పర్యావరణవేత్త డాక్టర్ శాంతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఋతుప్రేమపై మహిళలకు అవగాహన సదస్సు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సూర్యాపేట మహిళలు స్వచ్ఛ సూర్యాపేట కోసం చేపట్టిన పవిత్రమైన యజ్ఞంలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. మహిళలు రుతుస్రావ సమయంలో రసాయనిక ప్యాడ్స్ వాడటం వల్ల అనారోగ్య పాలవుతున్నారని, దీని కోసమే డాక్టర్ శాంతి ద్వారా జిల్లాలో రుతు ప్రేమ అవగాహన సదస్సులు జరిపి మహిళలందరూ ప్యాడ్స్ బదులుగా కప్స్ వాడే విధంగా జిల్లా యంత్రాంగం సహాయంతో మహిళలకు అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని మొక్కలు నాటడం, ప్లాస్టిక్ నిరోధించడం అందరం ఆచరించాలని మంత్రి పేర్కొన్నారు. ప్రపంచమంతా సూర్యాపేటని చూసి నేర్చుకునే విధంగా చేస్తానని, దీనిలో భాగంగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం చేపట్టడం జరిగిందని దీనిలో ప్రతి షాపు నందు సూర్య రశ్మితో నడిచే విధంగా ఎక్కడ ఫ్యాన్ లేకుండా చల్లని గాలులతో ఉండే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తడి పొడి చెత్త కాకుండా మూడో రకం హానికరమైన చెత్త ఒక సవాలుగా మారిందని వాటిలో ముఖ్యంగా మహిళా నాప్కిన్స్ చిన్నపిల్లలు డైపర్లు వల్ల పర్యావరణానికి హాని జరుగుతుందనే ఉద్దేశంతో వాటిని వాడకుండా పర్యావరణ వేత్త డాక్టర్ శాంతి నాప్కిన్స్ కి బదులుగా కప్స్ వాడాలని వారి బృందం చేస్తున్న కృషికి నా ఆశీస్సులు అండదండలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సిహెచ్ ప్రియాంక, జెడ్పీ చైర్ పర్సన్ దీపికా యుగంధర్, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ అన్నపూర్ణ శ్రీనివాస్, పెన్పాడు జడ్పిటిసి మామిడి అనిత ,చివేముల ఎంపీపీ కుమారి, జడ్పిటిసి జీడి బిక్షం, డి డబ్ల్యు ఓ జ్యోతి పద్మ ,మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ శారద, ప్రజా ప్రతినిధులు సిబ్బంది పాల్గొన్నారు.

సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు

మిట్టగడపల ముత్యాలు

నవతెలంగాణ-కోదాడరూరల్



నాడు తెలంగాణలో భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన మహత్తరా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారతత్వాన్ని నేటితరం కొనసాగించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మిట్ట గనుపుల ముత్యాలు పిలుపునిచ్చారు. ఆ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆదివారం స్థానిక సుందరయ్య భవనంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సభ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా అమరవీరులకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ముత్యాలు మాట్లాడుతూ నాడు కమ్యూనిస్టుల నాయకత్వం సాగిన పోరాటం ఆ పోరాటానికి సంబంధం లేని బిజెపి బీఆర్ఎస్ పార్టీలు తప్పుడు వాదనలు చేస్తున్నాయని వారు అన్నారు నాడు తెలంగాణలో సాగిన పోరాట ఫలితంగా నాలుగు లక్షల ఎకరాల భూమి పంపిన జరిపి మూడు వేల గ్రామాల్లో గ్రామ రాజ్యాలు ఏర్పాటు చేసి పేద ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్రాలు కల్పించింది కమ్యూనిస్టులేనని వారు అన్నారు బిజెపి ఆ పోరాటాన్ని మత రంగు పూసి హిందూ ముస్లిం మధ్య ఘర్షణగా సృష్టిస్తుందని వారు అన్నారు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ఫలితంగా దేశంలో భూ సంస్కరణల చట్టం కౌల్దారి రక్షణ చట్టం పౌర హక్కులు వచ్చాయని వారన్నారు కమ్యూనిస్టుల పోరాట ఫలితమే తెలంగాణలో రాచరిక పాలన అంతమై అని అన్నారు నేడు కేంద్రంలో ఉన్న బిజెపి సర్కార్ రాష్ట్రంలో టిఆర్ఎస్.గడిచిన తొమ్మిది సంవత్సరాల కాలంలో పేద ప్రజలపై మోయలేని భారాలు మోపిందని విమర్శించారు ధరలు. నిరుద్యోగం రోజురోజుకు పెరుగుతున్నాయని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జుట్టుకొండ బసవయ్య సిపిఎం నాయకులు వెలధి పద్మావతి, కుకడపు నళిని, రైతు సంఘం నాయకులు ఏనుగుల వీరాంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నారసాని వెంకటేశ్వర్లు ,శ్రీను, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల: వీర తెలంగాణ సాయిధ రైతాంగ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని సిపిఎం మండల కార్యదర్శిసిరికొండ శ్రీను అన్నారు. మండల పరిధిలోని పెంచికల్ దీన్నే గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ0 సందర్భంగా తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల స్మారక స్థూపాలపై పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..1945 నుంచి 1951 వరకు వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట%శీ% కొనసాగిందని, ఆ క్రమంలో నెహ్రూ సైన్యం మరియు నైజం ప్రభుత్వ పోలీసులు గుండాలు దౌర్జన్యాలకు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ప్రజలు 4000 మంది మరణించారని, ఆ సందర్భంగా ఆ పోరాటం ద్వారా తెలంగాణలో 10 లక్షల ఎకరాల భూములను సాధించుకొని భూమి లేని పేదలందరికీ పంపిణీ చేయడం జరిగిందని, నాలుగువేల గ్రామాలలో ఈ పోరాటం కొనసాగిందని, భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం మహారాష్ట్రలోని కొంత ప్రాంతం కర్ణాటకలోని కొంత ప్రాంతం మిగతా తెలంగాణ ప్రాంతంలో జరిగిందన్నారు.

ఈ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టు పార్టీలు మాత్రమే నన్నారు. కానీ నేడు కొన్ని పార్టీలు మేము అంటే మేమేవారసులమని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఆ పోరాటంలో మొదటి అమరుడు దొడ్డి కొమరయ్య ఆ తర్వాత చాకలి ఐలమ్మ ఆంధ్ర మహాసభ ద్వారా ఈ పోరాటం నిర్వహించారు. ఆ పోరాట స్ఫూర్తిని తీసుకొని నేడు దేశవ్యాప్తంగా ప్రజలు రైతులు కార్మికులు వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించి పెట్టుబడుదారి విధానాలను , బూర్జువ పార్టీల విధానాలు ఎండగట్టి తమ కావాల్సిన హక్కుల కోసం మరోసారి దేశవ్యాప్తంగా పోరాటాలు నిర్వహించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అల్వాల శ్రీధర్, నందమూరి బాబురావు, రాములమ్మ, బొప్పన రానమ్మ జీడిమెట్ల రవి సతీష్ నగేష్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

- పూజా కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి జగదీష్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



సూర్యాపేట

ముక్కోటి దేవతలకు ఆదిగురువు, సకల సృష్టికి ఆది పురుషుడు భగవాన్ విరాట్ విశ్వకర్మ జయంతి ఉత్సవాలను ఆదివారం స్థానిక 48వ వార్డు విశ్వకర్మ వీధిలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి పూజ కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దేవతల గురువైన భగవాన్ విరాట్ విశ్వకర్మ సైన్సు కూడా కనిపెట్టలేని ఎన్నో గొప్ప నిర్మాణాలను చేశారన్నారు. దేవతలచే పూజలందు కున్న భగవాన్ విరాట్ విశ్వకర్మ చేతివృత్తులకు ఆద్యుడని, సైన్స్ ఎంతగా అభివృద్ధి చెందినప్పటికీ విశ్వకర్మ వేసిన బీజమే దినదిన అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, విశ్వ బ్రాహ్మణ సంఘము ,సా మిల్ అండ్ మర్చంట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తౌడోజు సలేంద్రాచారి,విశ్వకర్మ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు శ్రీపాది లక్ష్మణా చారి , ప్రధాన కార్యదర్శులు గుంటోజు కిరణ్ ,వలవోజు మురళి, వెలది గోపి ,జిల్లా నాయకులు రంగు దీలిప్ కుమార్ ,కొండగూడురు లక్ష్మణా చారి ,పర్వతం శ్రీదర్ ,మేడారపు బ్రహ్మాచారి , ఓరోజు వెంకటాచారి ,శ్రీపాద లక్ష్మణాచారి, గుంటోజు కిరణ్,తంగెళ్ళపెల్లి నర్సింహ్మాచారి, బట్టి సూరజ్ తదితరులు పాల్గొన్నారు.



మునగాల

మునగాల: జిల్లాలోని అనేక మండలాల్లో విశ్వకర్మ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో విశ్వకర్మ మాతృ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలను నిర్వ హించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బంగారపు శ్రీనివాస్ మాట్లాడుతూ విశ్వకర్మ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం పండుగగా నిర్ణయించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కాశీ నాగార్జున చారి, జిల్లా ప్ర ధాన కార్యదర్శి అద్దోజు శ్రీనివాస చారి, జిల్లా మహిళా అధ్యక్షురాలు ధనాలకో ట నాగమణి, మండల మహిళా అధ్య క్షురాలు ఉషారాణి, వెలిద వెంకటప్పా చారి, సోమాచారి, శ్రీకాంత్ చారి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్: పెన్‌పహాడ్ మండలంలోని ధర్మాపురం గ్రామంలో నిర్వహించిన విశ్వకర్మ జయంతి వేడుకల్లో భాగంగా జెండా ఎగరవేసి, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మలు జిల్లోజు సోమేశ్వరచారి, చేరాల భాస్కరాచారి, కాగితాల శ్రీనివాసచారి, వంశీ, రామకృష్ణ, వినిల్, కృష్ణమాచారి పాల్గొన్నారు.

తిరుమలగిరి: తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని ఎక్స్ రోడ్ చౌరస్తా లో స్వర్ణ కార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో స్వర్ణ కార సంఘం సోదరులు,మాచర్ల మల్లికార్జున చారి, తంగళ్ళపల్లి మధు, సత్యనారాయణ చారి, మారోజు ఈశ్వర చారి, చిట్టి బాబు, మాచర్ల నాగాచారి తదితరులు పాల్గొన్నారు.

హుజూర్నగర్: పట్టణంలోని లింగగిరి రోడ్డు నందు ఉన్న విశ్వ బ్రాహ్మణుల ఆరాధ్యదైవం విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానంలో ఆదివారం ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం నాయకుడు దేవస్థానం అధ్యక్షుడు తాళ్లూరి హనుమాచారి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాగి శ్రీనివాస్ నమోదు నవీన్ రుద్రోజు శ్రీనివాస చారి అమరవరం బ్రహ్మాచారి శ్రీనివాసాచారి వెంకటాచారి చేపూరి నరసింహ చారి కే నరేష్ బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు దూళిపాల శ్రీనివాస్ బొడ్డుపల్లి గోవిందరావు గూడెపు దీప పండ్ల నాగరాజు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు సహకరించకపోతే తగిన బుద్ధి చెప్తాం

నవతెలంగాణ-చివ్వెంల

పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు సహకరించకపోతే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు తగిన బుద్ధి చెప్తామని ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు ఎర్ర వీరస్వామి హెచ్చరించారు. ఆదివారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట చేస్తున్న రిలేనిరాహార దీక్షలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చివ్వెంల మండల ఇంచార్జ్ బొడ్డు విజయ్ కుమార్, మండల కన్వీనర్ చెరుకుపల్లి సతీష్, ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షుడు సిరపంగి నాగరాజు , నకరికంటి రవి, ఏర్పుల పృథ్వీరాజ్, బచ్చలి దుర్గ ప్రసాద్, ఏర్పుల మహేందర్, సిరపంగి సైదులు, అశోక్, బచ్చలి నాగయ్య, బచ్చలి వంశీ, రామ్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాటరీ ట్రై సైకిల్ అందజేసిన మంత్రి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా మండలంలోని అనాజీపురం గ్రామానికి చెందిన వికలాంగుడైన లక్కపాక రాములుకి బ్యాటరీతో నడిచే ట్రై సైకిల్ ను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులకు ప్రభుత్వం తోడుగా ఉంటుందని అన్నారున. కార్యక్రమంలో సర్పంచ్ చెన్ను శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్టీల్ బ్యాంక్ ఏర్పాటు

- ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టుటే లక్ష్యం
- ప్రారంభించిన మంత్రి జగదీష్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాలో ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టడంలో భాగంగా పురపాలిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంకును ఆదివారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. సూర్యాపేట మున్సిపాలిటీ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) స్వయం సహాయక సంఘాలకు సంబంధించి భానుపూరి స్ఫూర్తి పట్టణ సమాఖ్యల సంయుక్తంతో స్టీల్ బ్యాంకును జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివాహ, గృహ ప్రవేశాలు తదితర శుభకార్యములలో ప్లాస్టిక్ విస్తారు, ప్లాస్టిక్ గ్లాసులు, ప్లాస్టిక్ వస్తువుల మరియు కాగితం వస్తువుల వినియోగాన్ని తగ్గించడానికి స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేసినట్టుగా తెలిపారు. రోజువారి కిరాయి చొప్పున స్టీల్ సామాన్లను వివిధ శుభ కార్యములకు అద్దె పద్ధతిన ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు, అడిషనల్ కలెక్టర్లు ప్రియాంక, వెంకట్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ పేరుమాళ్ల అన్నపూర్ణ మున్సిపల్ కమిషనర్ రామాంజుల రెడ్డి, మెప్మా పథక సంచాలకులు రమేష్ నాయక్ పట్టణ సమాఖ్య ప్రతినిధులు వెన్న కవిత, విజయలక్ష్మి , రాణి మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతన్నల సాయుధ పోరాటం మరువలేనిది

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సూర్యనారాయణ

నవతెలంగాణ-అనంతగిరి

తెలంగాణ రైతన్న సాయుధ పోరాటం మరువలేనిదని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ అన్నారు. ఆదివారం అమీనాబాద్ గ్రామంలో సాయుధ పోరాట అమరవీరుల స్మారక స్థూపాలపై మాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, మండల కమిటీ సభ్యులు సాదె కోటేశ్వరావు, గోపతి బిక్షమయ్య, జుట్టుకొండ వీరయ్య, వెంపటి శ్రీనివాసు, కొండమడుగుల చిన్న వెంకటేశ్వర్లు, సాదె శ్రీనివాసరావు, పెద్ద వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

'సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె ఆగదు'

నవతెలంగాణ-పెన్‌పహాడ్

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె ఆగదని అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ జిల్లా కార్యదర్శి బొలిశెట్టి భాస్కరమ్మ అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఆదివారం సమ్మెను 7వ రోజు కొనసాగించారు. తమ శ్రమను ప్రభుత్వం గుర్తించి తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడిలు ఊర్మిళ, లలిత, వసంత, లక్ష్మి, జానీబేగం, జయమ్మ విజయ, మంజుల, వెంకటమ్మ దేవరాణి, లీలమ్మ బుజ్జమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ సీటు సాధించడం అభినందనీయం

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని గణపవరం గ్రామానికి చెందిన ఆత్కూరి నీలిమ, సంధ్యలు ఇటీవల విడుదలైన నీట్ 2023లో ఉత్తీర్ణులై ఎంబీబీఎస్ సీట్లను సాధించడం అభినందనీయమని సర్పంచ్ పోట్ల శ్రీవిజయకిరణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం నీలిమ సంధ్యలను శాలువాతో సత్కరించి మాట్లాడారు. వారు ఎంబీబీఎస్‌లో సీటు సాధించి గణపవరం గ్రామానికి వన్నెతెచ్చారన్నారు. మధ్యతరగతి కుటుంబానికి చెందిన వీరి తల్లిదండ్రులు ఆత్కూరి కొండలు వీరలక్ష్మిలు కోదాడలో హెల్త్ డిపార్ట్మెంట్లో ఔట్సోర్స్ ఉద్యోగులుగా కొనసాగుతున్నారు. తాము సాధించలేనిది తమ బిడ్డలు సాధించటం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.

నేడు హిందువులకు పవిత్రమైన దినం

- వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

వినాయక చవితి పర్వదినం హిందువులకు ఎంతో పవిత్రమైనదని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. వినాయక చవితి పండుగ సందర్భంగా ఆదివారం ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. ప్రజలందరూ చేపట్టబోయే కార్యక్రమాలు లంబోధరుడి ఆశీస్సులతో నిర్విఘ్నంగా కొనసాగి, ప్రజలు సుఖశాంతులతో ఆనందంగా ఉండేలా దీవెనలు అందివ్వాలని విఘ్నేశ్వరుని ప్రార్థించారు. నవరాత్రులతోపాటు, నిమజ్జనం సందర్భంగా ప్రజలందరికీ ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా తెలంగాణ ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టిందని తెలిపారు.

ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు ప్రదానం

నవతెలంగాణ-చివ్వెంల

స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ -2023 నకు సంబంధించిన జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు చివ్వేంల మండలం తిరుమలగిరి(జి) గ్రామపంచాయతీ సర్పంచ్ కంచర్ల నిర్మల గోవిందరెడ్డి కి తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు అందజేసి, సన్మానించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ వెంకట్రావు , ఎసి ఎల్ బి ప్రియాంక, జడ్పీ చైర్ పర్సన్ దీపిక ,సి ఈ ఓ సురేష్, డి ఆర్ డి ఓ పీడీ కిరణ్ కుమార్ ,డీపీవో యాదయ్య , ఎంపీపీ ధరావత్ కుమారి బాబు నాయక్, ఎంపీడీఓ లక్ష్మి , ఎంపీవో గోపి , ఏ పి ఓ నాగయ్య ఇతరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు గండు వీరస్వామికి అభినందనలు

నవతెలంగాణ-హుజూర్ నగర్

బోధనోపకరణ మెళుకువలతో విద్యార్థులకు బోధన సులభతరంగా చేస్తూ అభ్యాసన విధానం మెరుగుపరుస్తున్న కారణంగా ఎంపీపీఎస్ కింద తండా ప్రధానోపాధ్యాయుడు గండు వీరస్వామి ప్రశంసా పత్రం రావడంపట్ల పట్టణంలోని ఆయన మిత్రుడు సామాజిక కార్యకర్త ఆకుల రాము మరియు పలువురు మిత్రులు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి మరియు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నందుకు అభినందనలు తెలిపారు.

కొనసాగుతున్న మండల దీక్ష

నవ తెలంగాణ- రాజాపేట

రాజపేట మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే గెజిట్ న విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష ఆదివారం నాటికి 404వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షకు గుర్రం సిద్ధిరాములు, చిన్న గౌరాయపల్లి ఉపసర్పంచ్ గంజి పాండురంగం, చల్లూరి చిన్నపోశయ్య , కలకుంట్ల కొమురయ్య, బల్లనరహరి, సామల భాస్కర్, మారబోయిన సోమయ్య, కటకం నగేష్, బూరెల శ్రీనివాస్, ఎలగందుల శ్రీనివాస్, గణపురం నర్సింహులు, వడ్లకొండ మధు, మీసా ఐలయ్య, ఎల సత్యనారాయణ, కొన్నే రామచంద్రం,బత్తేం మధు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్, ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్, ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్, మాజీ సర్పంచ్ నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ స్వచ్ఛ సాధనకు ప్రజలు సహకరించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ స్వచ్ఛ సాధనకు ప్రజలంతా సహకరించాలని మున్సిపల్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు తెలిపారు. ఆదివారం మున్సిపల్ కార్యాలయం ముందు తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా ఆయన జాతీయజెండావిష్కరించారు. అనంతరం మున్సిపల్ ఆధ్వర్యంలో చేపట్టిన స్వచ్ఛ చౌటుప్పల్ కార్యక్రమాన్ని పట్టణ పురవీధులగుండా ప్రదర్శనగా వెళ్లి వీధుల్లో ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించారు. చారిత్రకమైన మెట్ల బావి వద్ద ప్రతిజ్ఞచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్‌రెడ్డి, వైస్‌ఛైర్మన్ బత్తుల శ్రీశైలం, సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్, కౌన్సిలర్లు కొయ్యడ సైదులుగౌడ్, బండమీది మల్లేశం, పోలోజు శ్రీధర్‌బాబు, ఎమ్‌డి.బాబాషరీఫ్, కోరగోని లింగస్వామి, ఆలె నాగరాజు, సుల్తాన్ రాజు పాల్గొన్నారు.

నైజాం నవాబుల కోరలు పీకింది ఎర్ర జెండానే

- చరిత్రను వక్రీకరిస్తున్న పార్టీలు
- తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి వారసులు కమ్యూనిస్టులే
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ -భూదాన్ పోచంపల్లి

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి వారసులు కమ్యూనిస్టులేనని , సాయుధ పోరాటం ద్వారా ఎర్రజెండా నాయకత్వంలో నైజాం నవాబుల కోరలు పీకిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ అన్నారు. ఆదివారం మండల పరిధిలో పిలాయిపల్లి గ్రామంలో వీర తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా పోచంపల్లి మండలంలోని పిల్లాయి పల్లి గ్రామంలో అమరవీరుల స్థూపం వద్ద పులమల వేసి ఘనంగా నివాళులర్పించఅనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ గత రెండు వందల ఏళ్లపాటు తెలంగాణలో నైజాం నవాబుల పాలన కొనసాగిందన్నారు. తెలంగాణ ప్రాంతంలో వెట్టి చాకిరి దొరల దోపిడీకి వ్యతిరేకంగా కమ్యూనిస్టుల నాయకత్వంలో సాయుధ పోరాటం జరిగిందన్నారు. కేంద్రంలో మోడీ సర్కారు అదాని, అంబానీ వంటి కార్పొరేట్ శక్తులకు కొమ్ముగాస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ కార్మికుల ఉపాధిని దెబ్బతీస్తుందన్నారు . పార్టీ రాష్ట్ర నాయకులు కొండమడుగు నరసింహ మాట్లాడుతూ ఈ గ్రామంలో 1926వ సంవత్సరంలో కళ్లెం వీరారెడ్డి పాఠశాల ఏర్పాటు చేసి రావి నారాయణరెడ్డి తో ప్రారంభోత్సవం చేయించిన ఘనత ఈ ఊరికే దక్కిందన్నారు. పార్టీ సీనియర్ నాయకులు గూడూరుఅంజిరెడ్డిమాట్లాడుతూ పిలాయిపల్లి గ్రామం లో 438 సర్వేనెంబర్ సుమారు 238 ఎకరాల భూమిని భూమిలేని



వలిగొండరూరల్

నిరుపేదలకు పంచామన్నారు. గూడూరు బుచ్చిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గసభ్యులు మాటూరి బాలరాజు కల్లూరి మల్లేశం దాసరి పాండు గడ్డం వెంకటేష్, వనం రాజ. కోట రామచంద్రారెడ్డి ప్రసాదం విష్ణు సింగల్ విండో డైరెక్టర్ అందేలా జ్యోతి అశోక్. మంచాల మధు పత్తి బిక్షపతి శీను పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

నాగిరెడ్డిపల్లి రైల్వే స్టేషన్ కు రావి నారాయణరెడ్డి పేరు పెట్టాలి

భువనగిరిరూరల్ : నాగిరెడ్డిపల్లి రైల్వే స్టేషన్ కు కామ్రేడ్ రావి నారాయణరెడ్డి పేరు పెట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ కోరారు. ఆదివారం వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలో గల కామ్రేడ్ రావి నారాయణరెడ్డి స్తూపం వద్ద పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఆ పార్టీ మండల కార్యదర్శి దయ్యాల నరసింహ అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. గతంలో బొల్లెపల్లి గ్రామంలో అధికార పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు కామ్రేడ్ రావి నారాయణరెడ్డి పేరుమీద జిల్లా కేంద్రంలో, ట్యాంకుబండు పైన విగ్రహం పెట్టిస్తామని హామీ ఇచ్చారని, హామీని నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు గౌడ్, కల్లూరి మల్లేశం,



భూదాన్ పోచంపల్లి

దాసరి పాండు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వీరపల్లి ముత్యాలు, సిపిఎం మండల కార్యదర్శి దయ్యాల నరసింహ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎదునూరి మల్లేశం, శాఖ కార్యదర్శి అబ్దుల్లాపురం వెంకటేష్, కొండాపురం యాదగిరి, బొల్లెపల్లి కిషన్, కొల్లూరు సిద్దూరాజు, భూపాల్ రెడ్డి, లచ్చిరెడ్డి, నరసింహ, పాక జహంగీర్ యాదవ్ పాల్గొన్నారు.

రాజబోయిన నరసింహకు సన్మానం

తెలంగాణ సాయుధ రైతాంగా పోరాటంలో పనిచేసిన మండలంలోని హన్మపురం గ్రామానికి చెందిన రాజబోయిన నరసింహను సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దయ్యాల నరసింహ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి మోటే ఎల్లయ్య, రాగాల రాజేశ్వరి, తెలజూరి మాణిక్యం, దయ్యాల మల్లేశం, తోటకూర గణేష్, రంగ శోభ, కుసుమ మధు, ఎర్రబోయిన కిష్టయ్య, రాజబోయిన శేఖర్, రవి పాల్గొన్నారు.

బీబీనగర్: తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ అన్నారు. ఆదివారం మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా మండలంలోని వెంకిర్యాల, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో కామ్రేడ్ చింతల గంగమ్మ ,చింతల యాదగిరి రెడ్డి, కోదండరామిరెడ్డి ,స్థూపాల వద్ద పూలమాలతో ఘన నివాళులర్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో విరోచితమైన పోరాటాలు చేసిన వారి గురించి వర్ణించారు సాయుధ పోరాటం 1946 - 51 మధ్య సాగిన విరోచిత తెలంగాణ సాయుధ పోరాటానికి ప్రపంచ స్థాయి పోరాటంలో ఒకటిగా గుర్తింపు వచ్చిందని అన్నారు. ముస్లిం రజాకార్లు ఒకటే పేద రైతులని చిత్రహింసలు పెడుతుండగా అన్ని కులాల మతాల ప్రజల్ని సాయుదులుగా తీర్చిదిద్ది కమ్యూనిస్టులు జరిపిన పోరాటం వల్ల 10 లక్షల ఎకరాల భూములు పేదల స్వాధీనం చేసుకోగలిగారన్నారు. ఈ పోరాటంలో 4,000 మంది ప్రాణ త్యాగం చేశారని గుర్తు చేశారు. పదివేల గ్రామాలు విముక్తి అయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ



బీబీనగర్

సభ్యులు కొండమడుగు నరసింహ, కార్యదర్శి వర్గ సభ్యులు మాటురి బాలరాజ్ ,కల్లూరి మల్లేశం ,దాసరి పాండు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి పీర్లపల్లి ముత్యాలు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ ,వనం రాజు, మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, మండల నాయకులు



భువనగిరిరూరల్

బాలబోయిన జంగయ్య, చింతల సుబ్బారెడ్డి ,మంద కిరణ్ కుమార్, గ్యార సురేష్, పొట్ట యాదమ్మ ,ధరావత్ రమేష్ నాయక్, పసలాది రవి, తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ రూరల్ : మండల పరిధిలోని పహిల్వాన్ పురం గ్రామంలో సాయుధ పోరాట యోధుడు పాల్వంచ రాములు స్మారక స్థూపం వద్ద సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీర్క శ్రీశైలం రెడ్డి, సీనియర్ నాయకులు దండెం నర్సిరెడ్డి,నాయకులు చేగూరి నగేష్, రేపాక ముత్యాలు,బంధారపు ధనుంజయ, రాగిరు కృష్ణ స్వామి,వట్టిపెల్లి చంద్రయ్య, బందారపు వీరస్వామి వనగంటి స్వామి తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం:తెలంగాణ రైతు సంఘం పోరాట నికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి, సీనియర్ నాయకులు దొంతగాని పెద్దులు అన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా మండలంలోని గుడిమల్కాపురం గ్రామంలోని మన్నే బక్కారెడ్డి, పుట్టపాక గ్రామంలోని గుత్త సీతారామరెడ్డి స్మారక స్థూపాల వద్ద జెండాలు



సంస్థాన్‌నారాయణపురర్

ఎగురవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశాల్లో వారు మాట్లాడారు.తెలంగాణలో భూస్వాములు,దొరలు,జమీందారులు లక్షలాది ఎకరాల భూములు తమ చేతుల్లో పెట్టుకొని ప్రజలచే వెట్టి చేయించే వారన్నారు. ప్రజలను హింసిస్తున్న దొరలు, భూస్వాములు, జమీందారులపై పోరాటం నడిపిన చరిత్ర కమ్యూనిస్టులకు ఉందన్నారు.కమ్యూనిస్టులు 10 లక్షల ఎకరాల భూములు పంచి 3000 గ్రామ స్వరాజ్యాలు ఏర్పాటు చేశారన్నారు. నేడు మత రాజకీయాలు చేస్తున్న బిజెపి చరిత్రను వక్రీకరిస్తున్నారు. పోరాట అమరవీరుల స్ఫూర్తితో మతోన్మాదులపై పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి,ఎండి పాషా చౌటుప్పల రూరల్ కార్యదర్శి గంగాదేవి సైదులు, మండల కమిటీ సభ్యులు చింతకాయల నరసింహ, పిట్ట రాములు,అమరేందర్, కే సి రెడ్డి యాదవ రెడ్డి,కొంగరి మారయ్య,పంకర్ల యాదయ్య,బోయిని మల్లేష్, నరసింహ,రాచకొండ కృష్ణ,బొజ్జ బాలయ్య, తడక మోహన్,చేరక సంజీవరెడ్డి,అలివేలు సిఐటి నాయకులు బత్తుల దాసు,ఆకుల ధర్మయ్య,గంగాదేవి బిక్షపతి,గుండు దశరథ, సురివి రామాంజనేయ,బద్దం నర్సిరెడ్డి, మారయ్య,యాదయ్య,కుటుంబ సభ్యులు మన్నె శేఖర్ రెడ్డి,మన్నె భూపాల్ రెడ్డి,మన్నె అలివేలు తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడండి

- మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు

నవతెలంగాణ-చౌటుప్పల్



మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడాలని మున్సిపల్ చైర్మెన్‌వెన్‌రెడ్డి రాజు అన్నారు. ఆదివారం లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవా ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ప్రియాంక హాస్పిటల్ అధినేత లయన్ సుధీర్, డాక్టర్ శ్వేతప్రియాంక దంపతుల సౌజన్యంతో ఏర్పాటుచేసిన మట్టి విగ్రహాలను ఛైర్మన్ రాజుతో కలిసి వారు పంపిణీచేశారు. అనంతరం ఛైర్మెన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను ప్రతిష్టించి పూజించాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కటకం ప్రశాంత్, కార్యదర్శి కొసనం రాంరెడ్డి, ట్రస్టు ఛైర్మన్ దాచేపల్లి ప్రకాశ్, డీసీ మెంబర్స్ గోశిక కరుణాకర్, నాంపల్లి రమేశ్, ఉప్పు అంజనేయులు, పోలోజు శ్రీనివాస్‌చారి, కాసుల వెంకటేశం, కామిశెట్టి భాస్కర్, వనం రాజు, దాచేపల్లి శ్రీనివాస్, పోలోజు రాజుచారి, సూరోజు సత్యనారాయణ, ఎమ్‌డి.అత్తార్‌పాషా, కామిశెట్టి చంద్రశేఖర్, సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్, కౌన్సిలర్లు కొయ్యడ సైదులుగౌడ్, ఎమ్‌డి.బాబాషరీఫ్, లయన్ కృష్ణవర్ధన్‌రెడ్డి, డాక్టర్ వేముల నర్సింహ పాల్గొన్నారు.

శ్రీ విరాట్ విశ్వకర్మ మహోత్సవం

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆదివారం వారి చిత్ర పటానికి ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పూలదండ వేసి ఘనంగా అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీచైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్ర,



భువనగిరిరూరల్

జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎ భాస్కరరావు, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అమరేందర్ గౌడ్,జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ అమరేందర్, భువనగిరి ఆర్డీవో అమరేందర్, ఏసీపి వెంకటరెడ్డి, ఎంపీపీ నరాల నిర్మల,జెడ్పీటీసీ బీరు మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని విశ్వకర్మ భవనంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం విశ్వకర్మ మనుమయ సంఘం సభ్యులు, స్వర్ణకార సంఘం సభ్యులు జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంతంగి మదనాచారి, కందుకూరి కిశోర్, పోలోజు శ్రీనివాస్‌చారి, కొండోజు సంతోష్‌కుమార్, కూరెళ్ల బ్రహ్మచారి, పగిడోజు శశిభూషణచారి, ముటుకులోజు శ్రావణ్‌కుమార్, దాసోజు బిక్షమాచారి,



శానకొండ రాజు, పోలోజు మల్లాచారి, చొల్లేటి లక్ష్మీనారాయణ, పోలోజు నాగేశ్, సత్యనారాయణ, చిట్టిబాబు, సంపూర్ణచారి, రామాచారి పాల్గొన్నారు.

రామన్నపేట : వండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీ విశ్వకర్మ భగవాన్ జయంతి ఉత్సవాలను మండల కేంద్రంలోని పాత బస్టాండ్ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానంలో విశ్వకర్మ జెండా ఆవిష్కరణ నిర్వహించి, అనంతరం ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని అంగరంగా వైభవంగా నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు మారోజు అనంత చారి, మండల స్వర్ణకార సంఘం అధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు కన్నెకంటి వెంకటేశ్వరాచారి, జిల్లా కార్యదర్శి చోల్లేటి పాండురంగాచారి, మాజీ సర్పంచ్ మధుబాబు, వెల్లంకి మాజీ సర్పంచ్ కూరెళ్ళ నరసింహచారి, కాంజోజు శ్రీనివాస చారి, శానగొండ వెంకటాచారి, కొల్లోజు నరసింహచారి(సుచిత్ర), మారోజు రాఘవాచారి, గుంటోజు సైదాచారి, దశరథచారి, చేన్నోజు బాబుచారి, పురోహితులు బేతోజు సత్యనారాయణ శాస్త్రి, వెలకుర్తి భూషణ చారి, శశి పంతులు, చెల్లెటి నరేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

60బస్సులు,300కార్లతో తరలి వెళ్లిన బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట రూరల్

నవతెలంగాణ -యాదగిరిగుట్ట రూరల్

తుక్కుగూడలో ఆదివారం, జరిగిన సోనియా గాంధీ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభకు ఆలేరు నియోజకవర్గం నుండి టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో సుమారు 60 బస్సులల్లో, 300కార్లతో సుమారు పదివేల మంది తరలివెళ్లారు. ఈ నేపథ్యంలో యాదగిరిగుట్ట లో పదివేల మందికి భోజనాలను బీర్ల ఐలయ్య ఏర్పాటు చేసినారు. ఈ సంధర్భంగా భోజనాల ఏర్పాటును బీర్ల ఐలయ్యతో పాటు కాంగ్రెస్ నేతలు భరత్ గౌడ్, టౌన్ ఉపాధ్యక్షులు ముఖ్యర్ల వెంకటేష్, ఆత్మకూరు ఓబిసి బత్తిని ఉప్పలయ్య మండల నాయకులు రాజు, తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట: రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాదులోని తుక్కుగూడలో నిర్వహిస్తున్న విజయభేరి కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని అన్ని గ్రామాల నుండి కార్యకర్తలు, నాయకులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీసాల్వేర్ అశోక్, రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ జమీరుద్దీన్, అయ్యాడపు నర్సిరెడ్డి, నల్ల వెంకట్ రెడ్డి, పున్న రమేష్, దొమ్మాటి లింగారెడ్డి, తదితరులు ఉన్నారు.

చౌటుప్పల్ రూరల్: తుక్కుగూడలో జరుగుతున్న విజయభేరి బహిరంగ సభకు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు.అంతకుముందు దామెరలోని ఆయన క్యాంపు కార్యాలయం ముందు 200 భారీ కార్ల కాన్వాయ్ ను జండా ఊపి ప్రారంభించారు. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకా పనులను సహించలేక వివిధ గ్రామాల నుండి ఇందిరమ్మ రాజ్యం రావాలని సోనియాగాంధీ బహిరంగ సభకు భారీ ఎత్తున తరలి వెళు న్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో విజయభేరి సభ మునుగోడు ఇన్చార్జి మంజుల రెడ్డి,నియోజకవర్గ కోఆర్డినేటర్ గూడూరు వెంకటరెడ్డి,చౌటుప్పల్,నారాయణపురం మండలాల అధ్యక్షులు బోయ దేవేందర్,ఏపూరి సతీష్,చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,యువజన సంఘం మండల అధ్యక్షులు మాధగోని శేఖర్ గౌడ్, మునుగోడు నియోజకవర్గ నాయకులు రాచకొండ భార్గవ్, మందుగుల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ - రాజాపేట

పట్టణ కేంద్రానికి చెందిన ఎక్కలదేవి అనసూర్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబానికి జైశ్రీరామ్ ఫౌండేషన్ ద్వారా రూ.5వేల ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఊట్కూరి అశోక్ ,చెలమానపల్లి లక్ష్మన్,సంగం మధు, ఎక్కలదేవి శ్రీహరి, కొన్ని విజయ్, బిర్రు సురేష్, చింతం వేణు, కోయ మధు, హరిబాబూ ,పౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో పనిచేయాలి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో నేటి తరం పనిచేయాల్సిన అవసరం ఉందని భువనగిరి ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్ అన్నారు. ఆదివారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణ ముందు తెలంగాణ సాయుధ వారోత్సవాల సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, మాట్లాడారు. ఎందరో మహానుభావులు తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులు అయ్యారని, వారి త్యాగాలను గుర్తు చేశారు. భూమి, భుక్తి , విముక్తి కోసం దొడ్డి కొమరయ్య వారసత్వంతో పోరాటాలు చేసిన ఘన చరిత్ర తెలంగాణ పోరాటం అన్నారు. ఆంధ్ర పాలకుల నుంచి తెలంగాణ ప్రజలను విముక్తి చేసేందుకు సీఎం కేసీఆర్ అలుపెరుగని పోరాటం నిర్వహించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. నూతన తెలంగాణ రాష్ట్రం సీఎం కేసీఆర్ సహకారంతో అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందన్నారు. భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సహకారంతో భువనగిరి మండలం అభివృద్ధి పథంలో నడుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి జెడ్పీటీసీ సుబ్బురు బీరు మల్లయ్య, ఎంపీడీవో గుత్తా నరేందర్ రెడ్డి, ఎంపీఓ అనురాధ దేవి,ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు సామల వెంకటేష్, పి ఆర్ ఏ ఈ ప్రసాద్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్ : యాదగిరిగుట్ట పట్టణంలో, ఆదివారం ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండియన్ స్వచ్ఛత లీగ్ 2.0 కార్యక్రమంలో భాగంగా 17 సెప్టెంబర్ జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా పురపాలక సంఘం లో జాతీయ జెండాను యాదాద్రి మున్సిపల్ చైర్మెన్ ఎరుకల సుధాహేమెందర్ గౌడ్ ఎగరవేశారు. అనంతరం ఇండియన్ స్వచ్ఛతా లీగ్ సందర్భంగా మున్సిపల్ ఆఫీస్ నుండి శ్రీ లక్ష్మినరసింహ స్వామి పదాల వరకు ర్యాలీ నిర్వహించారు. అనతరం ఫ్రీ గార్బేజ్ సిటీ కార్యక్రమంలో భాగంగా పదాల దగ్గర వున్న చెత్తను ఎత్తి క్లీన్ చేశారు. అనంతరం మట్టివినాయకుల పంపిణీ చేశారు. సోమవారం జరుపుకోనున్న వినాయక చవితి సందర్భంగా యాదగిరిగుట్ట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మట్టివినాయకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రకృతిని రక్షించుకుందాం



భువనగిరిరూరల్

మట్టి వినాయకులను పూజిద్దాం అంటూ ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు నినాదాలు చేశారు. ఎస్ వి ఎస్ స్కూల్ ఎండి గొట్టిపర్తి భాస్కర్ ను మెమెంటో శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ మెడబోయిన కాటమ్ రాజు, కమిషనర్ బాలకృష్ణ, కౌన్సిలర్స్ గౌలికర్ అరుణరాజేష్, బూడిద సురేందర్, ముక్కర్ల మల్లేష్ యాదవ్, సీసా కృష్ణ, కొప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, మున్సిపల్ స్టాఫ్, మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆలేరు టౌన్ : జాతీయ సమైక్యత దినోత్సవం పురస్కరించుకొని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో, మార్కెట్ కమిటీ చైర్మన్ మొత్కుపల్లి జ్యోతి ప్రవీణ్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్. చైర్మన్ పోరెడ్డి శ్రీనివాసు, మున్సిపల్ చైర్మన్ వస్పరి. శంకరయ్య, పిఏసీఎస్, చైర్మన్ మొగలగాని. మల్లేశం, గుండ్ల గూడెం, సర్పంచ్ ఏ.మహేందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు , పాశికంటి. శ్రీనివాస్,పత్తి. వెంకటేష్, వార్డు కౌన్సిలర్ బేతి.రాములు, రైతు నాయకులు, జూకంటి. ఉప్పలయ్య మదర్, మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

రియల్ విజన్ హోంలో .. ప్లాట్ కొనుగోలుతో బంగారు భవిష్యత్తు



నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరు పట్టణానికి కుతవేటు దూరంలో ఉన్న రియల్ విజన్ హోంలో ప్లాట్ కొనుగోలు తో, కష్టమర్లకు బంగారు భవిష్యత్తు ఏర్పడుతుందని ,ఆలేరు శాసన సభ్యురాలు ,రాష్ట్ర ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, ప్రముఖ సినీ నటుడు సుమన్ అన్నారు. ఆలేరు మండలంలోని టంగుటూరు సమీపంలో రియల్ విజన్ హెూమ్ రియల్ ఎస్టేట్ వెంచర్ ని వారు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలేరు ప్రాంతం మొత్తం భవిష్యత్తులో టూరిజం అబ్బుగా ఏర్పడుతుందన్నారు. పక్కనే సోమేశ్వరాలయం, జైన దేవాలయం, మరో 20 కిలోమీటర్లు వెళ్తే సిద్దులగుట్ట ,సిద్దేశ్వర స్వామి ఆలయం, జీడికల్ రామాలయం ఉన్నాయన్నారు. ఆసియా ఖండంలోనే రెండవ ప్రసిద్ధిగాంచిన దేవాలయం జైన దేవాలయం ఉందన్నారు. కరువు నేలాగా ఉన్న ఆలేరు ప్రాంతం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరవతో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు తెచ్చారన్నారు. రియల్ విజన్ హోం వెంచర్ ఎండి శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ వెంచర్ లో ప్లాట్లు కొనుగోలు చేసి తమ పెట్టుబడులు భవిష్యత్తులో రేట్టింపు చేసుకోవాలని కోరారు. ఈటీవీ జబర్దస్త్ బృందం ఆటపాటలతో, తాటికలతో సబికులను అలరించారు. ఆహ్వానితులను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ సునీత, పెద్ద కందుకూరు మాజీ సర్పంచ్ సీసా. సర్పంచులు కోటగిరి పండరి, ఎసిరెడ్డి, మహేందర్ రెడ్డి , మాజీ సర్పంచ్. సిస.మనోహర్, సేల్స్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ

నవతెలంగాణ- రామన్నపేట

తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా స్థానిక సుభాష్ సెంటర్‌లో ఆదివారం జాతీయ జెండాను బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ నకిరేకంటి మొగులయ్య ఆవిష్కరించారు. అనంతరం భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి, అనంతరం రామన్నపేట ఏరియా హాస్పిటల్ లో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పి.మండల అధ్యక్షులు తాటిపాముల శివకృష్ణ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి శానకొండ మల్లికార్జున చారి, బీజేవైఎం అధ్యక్షులు అక్కెనపల్లి సైదులు, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుదుర్గయ్య, మండల అధ్యక్షులు రమేష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

అంకిరెడ్డిగూడెం గ్రామం నుండి వివిధ పార్టీల 25 మంది యువకులు మాజీ సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు.గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నామని యువకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో



బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్, మాజీ సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్, బిఎంటియు జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి,ఆనంద్ గౌడ్ రెడ్డి,మల్లేష్ గౌడ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సుర్వి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నల్లగొండ రీజియన్
సోమవారం | సెప్టెంబర్ 18,2023 | www.navatelangana.com

మధ్యాహ్న భోజన వంట కార్మికుల దీక్ష విరమణ

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



ఎండింగ్ బిల్లులు గౌరవ వేతనంగా 3 వేల రూపాయలు విడుదల చేసిన సందర్భంగా మధ్యాహ్న భోజనం వంట కార్మికులు రాష్ట్ర సంఘం తరపునముఖ్యమంత్రి కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. వారు చేపట్టిన నిరసన దీక్షలను ఆదివారం విరమించుకున్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన వంట కార్మికుల సంఘం చౌటుప్పల్ మండల అధ్యక్షురాలు వరలక్ష్మి,ఉపాధ్యక్షురాలు ఎస్.మంజుల, డి.మమత కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ చెక్కు అందజేత

నవతెలంగాణ- యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం వంగపల్లి గ్రామానికి చెందిన ఏనుగు మల్లారెడ్డికి లక్ష రూపాయల ఎల్ఓసీ చెక్కును డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో వంగపల్లి ఉపసర్పంచ్ రేపాక స్వామి, రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తే సహించబోం

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ -వలిగొండరూరల్



కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో జరిగిన వీరోచిత సాయుధ రైతాంగ పోరాటాన్ని వక్రీకరిస్తే సహించేది లేదని, బీజేపీ మతోన్మాద విధానాన్ని వెంటనే మానుకోవాలి సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు హెచ్చరించారు. ఆదివారం సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా సుంకిశాల, పులిగిల్ల గ్రామాల్లో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ నాడు తెలంగాణ ప్రాంతంలో భూమి,భుక్తి,విముక్తి కోసం,దొరల దోపిడీ దారుల నుండి స్వేచ్ఛ సమానత్వం కోసం జరిగిన గొప్ప చరిత్రను బిజెపి వక్రీకరిస్తుందన్నారు. ఈ పోరాటంలో కులం,మతం సంబంధం లేకుండా నైజాం రజాకార్ల తాబేదార్లుగా ఉన్న భూస్వాముల,పటేల్ పట్వారీల దోపిడీ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పేదలపై వేసిన నిర్బంధపు వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున మహా ఉద్యమం జరిగిందని అన్నారు. దీనిలో వివిధ వృత్తులకు చెందిన ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారని గుర్తుచేశారు. ఈ పోరాటం ద్వారా 4వేల మంది అమరులయ్యారని 10 లక్షల ఎకరాల భూమిని స్వాధీనం చేసుకొని పేదలకు పంచారన్నారు. విసునూరు రామచంద్రారెడ్డి, ప్రతాప్ రెడ్డి, విఠల్ రావు లాంటి భూస్వాములు హిందువులే కదా వీరు నైజాం ఏజెంట్లు కదా అని ప్రశ్నించారు. బిజెపి మతోన్మాదం ను రెచ్చగొట్టి ప్రయోజనం పొందాలని చూసే కుట్రలను తిప్పి కొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో సుంకిశాల, పులిగిల్ల మొగిలిపాక, పహిల్వాన్ పురం లాంటి అనేక గ్రామాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున ఈ ఉద్యమంలో పాల్గొన్నారని వారి యొక్క స్ఫూర్తి చైతన్యాన్ని ముందుకు తీసుకుపోయేందుకు ప్రజలంతా కమ్యూనిస్టులు చేస్తున్న ప్రజా పోరాటాల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. నాడు కమ్యూనిస్టులు చేసిన పోరాటాల ద్వారా నేటికీ పాలకులు భూమి పంపకమనే మాటను వీడడం లేదని వారి యొక్క పోరాట స్ఫూర్తి నేటికి కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు, పిఎన్ఎం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాక శివ, ఈర్ల పెళ్లి ముత్యాలు, పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కలుకూరి రామచందర్, మండల కమిటీ సభ్యులు కందాడి సత్తిరెడ్డి, కొండే కృష్ణయ్య, వాకిటి వెంకటరెడ్డి, బుగ్గ చంద్రమౌళి, సుంకి శాల మాజీ సర్పంచ్ పైళ్ల సంధ్యారాణి, వలిగొండ శాఖ కార్యదర్శి గర్దాసు నరసింహ, సుంకి శాల శాఖ కార్యదర్శి గూడూరు వెంకటరెడ్డి, నాయకులు ఉప్పలయ్య, వేముల నాగరాజు, మారబోయిన నరసింహ, వీర్ల రమేష్, ముత్యాలు, వడ్డమాని మధు, ఈర్ల నవీన్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి దేశానికే స్ఫూర్తి

- మహనీయుల త్యాగాలు చిరస్మరనీయం
- మంత్రి గుంట కండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ఎందరో త్యాగాలతో సాధించుకున్న తెలంగాణలో కులమతాలకతీతంగా జరుగుతున్న అభివృద్ధి దేశానికే స్ఫూర్తిగా నిలుస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంట కండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. ఆదివారం కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకల్లో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గుజ్జ దీపికా యుగంధర్, మున్సిపల్ చైర్ పర్సన్ పి. అన్నపూర్ణలతో కలసి పాల్గొని పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు.తెలంగాణ జాతీయ సమాఖ్యతా దినోత్సవం సందర్భంగా చిరస్మరనీయులైన ఆనాటి వీర యోధులందరికి పేరు పేరునా తలచుకోవడం కర్తవ్యమన్నారు. 1948వ సంవత్సరం 17వ తేదీన తెలంగాణ సువిశాల భారత దేశంలో అంతర్భాగంగా మారి ప్రజాస్వామ్య దశలోకి పరివర్తన చెందిందన్నారు. అలనాడు అవలంబించిన అనేక వ్యూహాలు, జరిపిన పోరాటాలు నెరపిన త్యాగలలో నాటి తెలంగాణ ప్రజలందరూ భాగస్వామ్యులే అని అన్నారు. తెలంగాణలో గంగా జమునా తెహజీబ్ నడుస్తుందని అన్నారు. హక్కులు కోసం ఒకటి చేసిన ఆదివాసీ యోధుడు కొమరంభీం సహసన్ని, భూస్వాముల ఆగడాలను ఎదిరించిన దొడ్డి కొమురయ్య అమరత్వాన్ని అలాగే సర్దార్ జమలాపురం కేశవరావు, వట్టి కోట ఆళ్వార్ స్వామి , రైతాంగా పోరాటానికి తిరుగులేని నాయకత్వాన్ని అందించిన త్యాగసిలి రావి నారాయణ రెడ్డి , వీర వనిత చాకలి ఐలమ్మ, మచ్చలేని మహా నాయకుడు భీం రెడ్డి నర్సింహ రెడ్డి, బొమ్మగాని సురవరం ప్రతాప్ రెడ్డి, ప్రజా కవి కాళోజీ, ధర్మ బిక్షం గౌడ్, మరెందరో త్యాగుల అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. సాధించి తెచ్చుకున్న తెలంగాణలో అన్ని రంగాల్లో గణనీయ ప్రగతి జరుగుతుందని దేశంలోని అన్ని రాష్ట్ర లు తెలంగాణ అభివృద్ధిని పరిశీలిస్తున్నారని అన్నారు. పట్టణాలు , పల్లెలు తేడా లేకుండా ప్రభుత్వం చేస్తున్న ప్రగతి ద్వారా తెలంగాణకు ఎన్నో అవార్డులు, రివార్డులు అందుతున్నాయని అన్నారు. అనంతరం పీఆర్, డిఆర్డీఓ శాఖల అధికారులు, సిబ్బందికి ,టిఎల్ఎం ఉపాధ్యాయులకు ప్రసంశ పత్రాలు అందజేశారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో 8 మంది వికలాంగులకు ట్రై సైకిళ్ళు అందచేత, వినాయక ప్రతిమలు అధికారులు, సిబ్బందికి అందజేశారు. అనంతరం లార్డ్ విరాట్ విశ్వ కర్మ చిత్ర పటానికి పూల మాల వేసి మహోత్సవ కార్యక్రమాన్ని ఈ సందర్భంగా ప్రారంభించారు. విద్యా శాఖ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల విద్యార్థులచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను అధికారులతో కలిసి తిలకించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి.హెచ్. ప్రియాంక, ఏ. వెంకట్ రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ గోపాగాని వెంకట్ నారాయణ,జడ్పీటీసీ జీడీ బిక్షం, గ్రంధాలయం సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, సి.ఈ.ఓ సురేష్, డిర్డీఓ కిరణ్ కుమార్, సి.పి.ఓ వెంకటేశ్వర్లు, డిఇఓ అశోక్, డి.యస్.పి. నాగభూషణం, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ సాయుధపోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులే

- బ్రీజేపీ, బీఆర్ఎస్ లకు సాయుధ పోరాటంతో ఏం సంబంధం లేదు
- శ్రీపీఐ(ఎం)రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి



నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. ఆదివారం స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ ముందు ఏర్పాటు చేసిన తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ బహిరంగ సభకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సాగిన పోరాటం మూలంగానే ప్రజలకు దోపిడీ, పీడనల నుండి విముక్తి కలిగిందన్నరు. నిజాం పాలనలో భూములన్నీ దొరలు, జాగీర్దార్లు, జమీందార్ల చేతుల్లో ఉండేవని, వారికి వ్యతిరేకంగా భూమి,భుక్తి,వెట్టిచాకిరీ విముక్తి కోసం కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సాయుధ పోరాటం సాగించి లక్షలాది ఎకరాలను పేదలకు పంపిణీ చేసిందన్నారు.సాయుధ పోరాటానికి ఎలాంటి సంబంధంలేని బీజేపీ వాస్తవ చరిత్రను వక్రీకరిస్తోందని విమర్శించారు.పుచ్చలపల్లి సుందరయ్య,రావి నారాయణ రెడ్డి,భీంరెటడ్డి నర్సింహా రెడ్డి, మల్లు స్వరాజ్యం లాంటి కమ్యూనిస్టుల యోధులు సాయుధ పోరాటానికి నాయకత్వం వహించారన్నారు. సాయుధ పోరాటానికి సంబంధం లేని బీజేపీ ఆ పోరాటాన్ని హిందూ, ముస్లింల పోరాటంగా చిత్రీకరించడం దుర్మార్గమన్నారు. ఆనాడు పల్లెల్లో దొరలు ,జమిందార్లు చేస్తున్న ఆగడాలను ఎదిరించి పోరాటాలు చేసిన చరిత్ర కమ్యూనిస్టు లదేనని అన్నారు. ఎన్నికల్లో ఓట్ల కోసం హిందూ మతాన్ని రెచ్చగొట్టడం బీజేపీకి అలవాటుగా మారిందన్నారు.తెలంగాణ సాయుధ పోరాటానికి బీజేపీ, బీఆర్ఎస్ తెలంగాణ పార్టీలకు సంబంధం లేదన్నారు. కమ్యూనిస్టులు నిర్వహించిన పోరాట ఫలితంగా పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచి ఇచ్చిన ఘనత కమ్యూనిస్టులకే దక్కిందన్నారు.ఈ పోరాటంలో నాలుగు వేల మంది బలి దానంతో తెలంగాణ విముక్తి అయిందన్నారు. 3000 గ్రామాలకు వెట్టి నుండి విముక్తి అయ్యాయని గుర్తు చేశారు.అంతకుముందు తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివారించారు. సిపిఐఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ బహిరంగ సభలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు,కోలిశెట్టి యాదగిరిరావు, మట్టి పెళ్లి సైదులు, చెరుకు ఏకలక్ష్మి,కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు దండ వెంకటరెడ్డి, ఎల్గూరి గోవింద్, జిల్లా పల్లి నరసింహారావు, మేకన బోయిన శేఖర్ ,వీరబోయిన రవి ,కొప్పుల రజిత,మేకన బోయిన సైదమ్మ,క%శీ%దాల శంకర్ రెడ్డి, పులుసు సత్యం, చిన్న పంగ నరసయ్య ఆత్మకూర్ (ఎస్), సూర్యాపేట రూరల్, టూ టౌన్ మండల పట్టణ కార్యదర్శి అవిరే అప్పయ్య మారం చంద్రారెడ్డి, బత్తుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

దేశంలోనే అగ్రగామిగా నిలిచిన తెలంగాణ

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సారధ్యంలో తెలంగాణ గత దశాబ్ద కాలంలో అన్ని రంగాలలో దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని ప్రభుత్వ విప్ శ్రీమతి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి జాతీయ పతాకావిష్కరణ గావించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె తెలంగాణ సాయుధ పోరాటం, తెలంగాణ రాష్ట్రం గత దశాబ్ద కాలంగా సాధిస్తున్న విజయాలను వివరించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి, డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎ భాస్కరరావు, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, భువనగిరి మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అమరేందర్ గౌడ్,జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ అమరేందర్, భువనగిరి ఆర్డీవో అమరేందర్, ఏసీపి వెంకటరెడ్డి, ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జడ్పిటిసి సుబ్బురు బీరు మల్లయ్య, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

భువనగిరి : తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ జెండాకు వందనం చేసి జాతీయగీతాన్ని ఆలపించి అనంతరం పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆవిష్కరించారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేసి జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణా రెడ్డి తో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ జడల అమరేందర్ గౌడ్ మున్సిపల్ చైర్మెన్ ఆంజనేయులు, వైస్ చైర్మెన్చింతల కృష్ణయ్య, ఎంపీపీ నరాల నిర్మల పాల్గొన్నారు.


భువనగిరిరూరల్


భువనగిరి

గ్రామీణ స్థితిగతులపై ..
వ్యవసాయ విద్యార్థినుల అధ్యయనం



నవతెలంగాణ -సూర్యపేటరూరల్

గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా లయోలా అకాడమీ సికింద్రాబాద్ , ఓరియంటల్ యూనివర్సిటీ మధ్యప్రదేశ్‌కి చెందిన బీఎస్సీ వ్యవసాయ డిగ్రీ కోర్సు విద్యార్థినులు, గ్రామీణ వ్యవసాయ విధానాలు స్థితిగతులను తెలుసుకొని గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ కార్యక్రమం ద్వారా అధ్యయనం చేసినట్లు కేవీకే శాస్త్రవేత్త ఆకుల నరేష్ తెలిపారు. కాసరబాధ గ్రామ పంచాయతీ కార్యాలయం అవరణంలో నిర్వహించిన గ్రామీణ అవగాహనా సదస్సు కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విద్యార్థినిలు గ్రామస్తులతో సంభాషించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి తెలుసుకొని వాటి పరిష్కార మార్గాలను గ్రామ పటం, వెన్ డయాగ్రమ్,పై చార్ట్,చిత్రాల రూపంలో ప్రదర్శించి గ్రామీణ రైతులకు అవగాహన కల్పించినట్లు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామం యొక్క వనరులను గ్రామ పటం ద్వారా చిత్రీకరించి, గ్రామంలోని రైతుల వర్గీకరణ, జనాభా భౌగోళికప్రాంతం ,నీటి వనరులు, వ్యవసాయ దిగుబడులు, చీడ పీడల నివారణకు ఆచరిస్తున్న మొదలగు విధానాల అంశాలపై, పై-చార్ట్ లో చిత్రీకరించి రైతులకు అవగాహనా కలిపించారు.అదేవిధంగా రైతులు ఎక్కువగా ఒకే పంట పండిస్తున్నారని దాని ద్వారా భూసారం తగ్గి, పంట చీడపీడలు ఎక్కువగా పెరిగి దిగుబడులు తగ్గుతున్నాయని తెలుపుతూ పంట మార్పిడి విధానాన్ని పాటించి దిగుబడులను పొందవచ్చు అన్నారు.వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు సూచనలు పాటించి రైతులు మంచి దిగుబడులు పొందాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ జీడి బిక్షం, గ్రామ సర్పంచ్ కొల్లు రేణుక నరేష్ , ఎంపిటిసి బంటు నాగమ్మ సైదులు రైతులు శ్రీనివాస్ రెడ్డి, రమణారెడ్డి, నాగరాజు, రామకృష్ణ, చందు మహిళా రైతులు, వ్యవసాయ విద్యార్థినిలు జాగృతి, దివ్య, తేజస్విని, కృష్ణవల్లి, సోనాలి, సుమశ్రీ, సుష్మ ,నందిత, హర్షవర్ధని, అంకిత,విజయ ప్రసన్న, సంధ్య, పాల్గొన్నారు.



మునిపంపుల వాసికి ప్రధానమంత్రి విశ్వకర్మ అవార్డు

- పీఎం విశ్వకర్మ అవార్డు అందుకున్నబూడిద ముత్యాలు

నవతెలంగాణ -రామన్నపేట

మండలంలోని మునిపంపుల గ్రామానికీ చెందిన కార్మికుడు బూడిద ముత్యాలు కు ఆదివారం దేశ ప్రధానమంత్రి విశ్వకర్మ స్కీం దేశ రాజధాని ఢిల్లీలో ప్రారంభిస్తున్న సందర్భంగా పీఎం విశ్వకర్మ అవార్డును ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అందజేశారు. దేశవ్యాప్తంగా 18 మంది కార్మికులను ఎంపిక చేయగా తెలంగాణ రాష్ట్రం నుండి మండలంలోని ముని పంపుల గ్రామం ఎంపిక రావడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం, అవార్డు అందుకున్న సందర్భంగా ఆయన ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. గ్రామానికి చెందిన బూడిద ముత్యాలుకు పట్ల గ్రామ సర్పంచ్ యాదాసు కవిత యాదయ్య తో పాటు గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

అంగన్వాడీ ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య వైఖరి వీడాలి

నవ తెలంగాణ- ఆలేరుటౌన్

అంగన్వాడి కార్మికుల సమస్యల పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్లక్ష్య వైఖరి విడనాడాలని చేయాలని, సిఐటియు జిల్లా నాయకులు మొరిగాడి రమేష్ అన్నారు. అంగన్వాడి టీచర్లు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన సమ్మె ఏడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్మికులు ఎమ్మార్వో ఆఫీస్ ముందు మోకాళ్లపై కూర్చొని నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి ఇవ్వాలని , ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ 10 లక్షల రూపాయలు టీచర్స్ కు ఇవ్వాలని , ఐదు లక్షల రూపాయలు ఆయాలకు ఇయ్యాలని డిమాండ్ చేశారు. తమిళనాడు, కేరళ ,కర్ణాటక , అస్సాం, పశ్చిమబెంగాల్ , రాష్ట్రాలలో అంగన్వాడీ కార్యకర్తలకు ఏ విధంగా అయితే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యంకల్పించారో అదేవిధంగా రాష్ట్రంలో కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి సంగీ.రాజు ,పద్మ , లక్ష్మి, మంజుల ,శారద, సంపూర్ణ , పద్మ , ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు..


ఆలేరుటౌన్

రాజాపేట: మండల కేంద్రంలోని తహసీల్దార్ ఆఫీస్ వద్ద అంగన్వాడి ఉద్యోగులు ఏడవ రోజు సమ్మెలో భాగంగా జిల్లా అధ్యక్షురాలు స్వప్న ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంగన్వాడీ టీచర్స్ నల్ల బ్యాడ్జీలు పెట్టుకొని నిరసన తెలిపారు. అంగన్వాడి టీచర్లకు కనీస వేతనం ఇవ్వాలని, అధికారుల వేధింపులను మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ భాగ్యలక్ష్మి, పద్మ ,స్వప్న ,నిర్మల తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్ : సమాజంలో మమేకమై సామాజిక సేవ చేస్తున్నటువంటి అర్హులైన అంగన్వాడీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఈఎస్ఐ వైద్య సేవలు అందించాలని పిఎఫ్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని ఆలేరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ రేగు బాల నర్సయ్య డిమాండ్ చేశారు. యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో ఆదివారం, ఏడో రోజు అంగన్వాడి కార్మికులు నిర్వహిస్తున్న దీక్షా శిబిరమునకు వెళ్లి సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షుడు మచ్చ నరసింహ గౌడ్, ప్రధాన కార్యదర్శి కళ్లెం బాబురావు గౌడ్, పట్టణ శాఖ అధ్యక్షుడు చిత్తర్ల శ్రీనివాస్ గౌడ్, దుర్గపతి కృష్ణ, కోలా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట రూరల్



వట్టే జానయ్య యాదవ్ పైన పెట్టిన అక్రమ కేసులను ఎత్తేయాలి

ఓయూ జేఏసీ చైర్మెన్ నోముల శేషు, ఎస్యెం శ్రీకాంత్ యాదవ్

నవ తెలంగాణ-సూర్యాపేట

డీసీఎంఎస్ చైర్మెన్ వట్టే జానయ్య యాదవ్ పైన పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని ఓయూ జేఏసీ చైర్మెన్ నోముల శేషు,ఎస్ యం శ్రీకాంత్ యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక జానయ్య యాదవ్ నివాసంలో కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు.ప్రజా క్షేత్రం లో జానయ్య యాదవ్ పై పెరుగుతున్న ప్రజా ఆదరణ చూసి ఓర్వలేక అక్రమ కేసులు బనాయించారని వారు విమర్శించారు. అదేవిధంగా కుటుంబ సభ్యులను పోలీసుల చేత హింసించడం జరుగుతుందని ఆరోపించారు. గతంలో లేని కేసులు గతంలో లేని బాదితులు ఇప్పుడే ఎందుకు తెర పైకి వచ్చారని వీరంతా మంత్రి జగదీశ్ రెడ్డి ప్రొద్భులంతోనే అక్రమ కేసులు పెట్టారని విమర్శించారు. ఈసారి వట్టే జానయ్య యాదవ్ ని గెలిపించి సూర్యాపేట గడ్డపై బహుజనుల జెండా ఎగరేస్తామని వారు స్పష్టంచేశారు. ఈ సమావేశంలో ఓయూ నాయకులు స్వామీ గౌడ్ ,నరసింహ ,ఉదయ్ కుమార్ ,వెంకటేష్ గౌడ్ ,అఖిల్ నాయక్ ,మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ దివస్- భారీ ర్యాలీ

నవతెలంగాణ-తిరుమలగిరి

స్వచ్ఛ భారత్ దివస్‌లో భాగంగా మీతో మేము సైతం అంటూ స్వచ్ఛ భారత్ దివస్ స్వచ్ఛత హై సేవ 2023 ఇండియన్ స్వచ్ఛత లీగ్ మరియు సఫాయి మిత్ర సురక్ష షివిర్ నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా ఆదివారం మున్సిపల్ కమిషనర్ డి.శ్రీను సమక్షంలో మండలంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మరియు వైస్ చైర్మన్, ఎంపీపీ స్నేహలత, మార్కెట్ చైర్మన్ కొమ్మినేని స్రవంతి సతీష్ కుమార్, ఆరో వార్డ్ కౌన్సిలర్ కుదురుపాక శ్రీలత,12వ వార్డ్ కౌన్సిలర్ సంకేపల్లి జ్యోతి, 15వ వార్డ్ కౌన్సిలర్ గిలకత్తుల ప్రియలత, రిటైర్ ఉపాధ్యాయులు బ్రాండ్ అంబాసిడర్ రహమాన్ అలీ, లయన్స్ క్లబ్ సభ్యులు కందుకూరు లక్ష్మయ్యకో ఆప్షన్ సభ్యులు మరియు మున్సిపల్ అధికారులు, అనధికారులు, వార్డ్ ఆఫీసర్స్, బిల్ కలెక్టర్స్, మెప్మా సిబ్బంది మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్ కె హాస్పిటల్ ఆధ్వర్యంలో 100 వ ఉచిత మెగా వైద్య శిబిరం

భువనగిరిరూరల్ : పట్టణంలోని శ్రీఆర్‌కే హాస్పిటల్ , చావా ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న పల్లె పల్లెకి వైద్యం కార్యక్రమంలో భాగంగా 100వ ఉచిత వైద్య శిబిరాన్ని మండలంలోని తాజ్పూర్ గ్రామంలో ఆదివారం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హాజరై, ప్రారంభించారు. గ్రామాల్లో పల్లె పల్లెకు వైద్యం పేరుతో వైద్య సేవలు నిర్వహించడం పట్ల అభినందించారు. అనంతరం ఆర్ కే హాస్పిటల్ ఎండి డాక్టర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలందరి సహకారంతో పల్లె పల్లెకు వైద్యం కార్యక్రమం తో ప్రజలకు సేవ చేస్తూ 100 ఉచిత మెగా వైద్య శిబిరాలను నిర్వహించినట్లు తెలిపారు. 200 మందికి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొమ్మరపు సురేష్, ఉప సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్, ఎంపీటీసీ సామల వెంకటేష్, క్యాంప్ ఆర్గనైజర్ కడపల చంద్రశేఖర్, కార్డియాలజిస్ట్ డాక్టర్ సుధాకర్ రెడ్డి, న్యూరాలజిస్ట్ డాక్టర్ శ్యామ్, జైశ్వాల్, డాక్టర్ చంద్ర కిరణ్, ఆర్తోపెడిక్ సర్జన్ డాక్టర్ రవితేజ, రవిచంద్ర, దంత వైద్యులు డాక్టర్ అశ్లేష పాల్గొన్నారు.

సాయుధ పోరాట స్ఫూర్తితో పోరాడుదాం

- ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ-గరిడేపల్లి

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల స్ఫూర్తితో పోరాడుతామనీ సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. మండల పరిధిలోని పొనుగోడు గ్రామంలో అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల వారోత్సవాలలో భాగంగా అమరవీరుల స్థూపం వద్ద నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ నాడు భూమి, భుక్తి, విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఎటువంటి పాత్ర లేని బీజేపీ వాళ్ల తెలంగాణ పోరాటాన్ని వక్రీకరిస్తునా రన్నారు. నాడు జరిగింది హిందూ ముస్లిం పోరాటం కాదని, భూమి, భుక్తి, విముక్తి కోసం సాగిన పోరాటమని గుర్తించుకోవాలన్నారు. నాటి నుండి నేటి వరకు ఎర్రజెండా నీడలో పేద ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తున్నామని, నాడు సాయుధ పోరాటంలో పది లక్షల ఎకరాల భూమిని పంచి, నాలుగు వేల మందిని బలిదానం మూడు వేల గ్రామాలలో గ్రామ స్వరాజ్యం స్థాపించిన చరిత్ర కమ్యూనిస్టులదన్నారు. నేడు కేంద్ర రాష్ట్ర పాలకులు పెరుగుతున్న ధరలను అదుపు చేయలేక, నిరుద్యోగ సమస్య పరిష్కారం చేయలేదన్నారు. దేశంలో కొంత మంది కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతున్నారన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని గద్దెదించాలని అన్నారు. అంతకు ముందు గరిడేపల్లి నుండి పొనుగోడు వరకు గ్రామంలో బారీ బైక్ ర్యాలీ నిర్వహించి అమరవీరుల స్థూపం వద్ద జెండా ఆవిష్కరించారు. ఈ సభలో ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్ జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్ రెడ్డి వట్టెపు సైదులు హుజూర్నగర్ మండల కార్యదర్శి పోసినబోయిన హుస్సేన్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య దోసపాటి భిక్షం పటాన్ మై బలి బొల్లిపల్లి శీను నందిపాటి మట్టయ్య మండవ సైదులు సుధాకర్ వెంకటప్పయ్య మలుసూరు అరవింద్ సోమయ్య శీను పాల్గొన్నారు.

టికెట్ ఆశించి భంగపడ్డ నేతలు

నోముల భగత్ కు సహకరించేనా....?

- బీఆర్ఎస్ టికెట్ రాకపోవడంతో నైరాశంలో ఆశవాహులు
- కేసీఆర్ సిట్టింగ్లకే సీట్లు ఇవ్వడంతో పంగపడ్డ నేతలు
- టికెట్ రాకపోవడంతో పార్టీలోనే ఉంటారా ఇతర పార్టీలోకి వెళ్తారా అనే సందిగ్ధం
- బూసిరెడ్డి పాండురంగారెడ్డి దారెటు



నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జున సాగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. త్వరలో జరగనున్న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో శాసన సభ్యులుగా పోటీ చేయాలనుకుని అధికార పార్టీ టికెట్ దక్కించుకోవడానికి ఇన్నాళ్లుగా ప్రయత్నించి టికెట్ రాకపోవడంతో భంగపడ్డ నేతలు ఏమి చేయాలో పాలు పోక దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. ఎమ్మెల్యే నోముల భగత్ కు అధిష్టానం మరో సారి టికెట్ కేటాయించడంతో ఆశావాహులు ఏకమై టికెట్ విషయంలో అధిష్టానం పునరాలోచించాలని సమావేశాలు నిర్వహించిన విషయం తెలిసిందే. టికెట్ విషయంలో వెనక్కితగ్గేదే లేదని అధిష్టానం సంకేతం ఇస్తుండటంతో బీఆర్ఎస్ క్యాడర్ ఎంత వరకు సపోర్ట్ చేస్తుందన్న చర్చ పార్టీ వర్గాల్లో జరుగుతోంది. ఉపఎన్నికల నాటినుండి ఇద్దరు నేతలు ఎమ్మెల్యే భగత్ వర్సెస్ ఎమ్మెల్సీ కోటిరెడ్డి వర్గాల మధ్య సఖ్యత లేకపోవడం ఇప్పుడు ఆ జాబితాలో టికెట్ ఆశించి భంగపడ్డ మరి కొంతమంది నేతల గ్రూపు రాజకీయాల కారణంగా పార్టీ పరిస్థితి అధ్వానంగా తయారైందని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఒకప్పుడు కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న నాగార్జునసాగర్ నియోజకవర్గం నోముల నర్సింహయ్య గెలుపుతో బీఆర్ఎస్ కంచుకోటగా మారింది. ఎన్నికలు సమీపిస్తుండటం ఆశావాహులు గ్రూపుగా ఏర్పడి ఎట్టి పరిస్థితుల్లో నోముల భగత్‌కు సహకరించేదిలేదని తెగేసి చెప్తుండటం విశేషం. పార్టీలో ఉన్నవారు సైతం వర్గాలుగా చీలిపోయి అంటీ ముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. క్యాడర్ భగత్‌కు ఏ విధంగా సహకరిస్తోందనన్న చర్చ జరుగుతోంది.



బూసిరెడ్డి పాండురంగారెడ్డి దారెటు...?

బూసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ బూసిరెడ్డి పాండురంగారెడ్డి గత 4,5నెలల నుండి నాగార్జునసాగర్ నియోజకవర్గంలో సామాజిక కార్యక్రమాలు చేపడుతూ..ప్రజలకు దగ్గరయ్యారు. పాండురంగారెడ్డి కూడా బీఆర్ఎస్ టికెట్ ఆశించి భంగపడ్డారు. నాగార్జునసాగర్ నియోజక వర్గంలో ఎలాంటి పదవి లేకుండానే ప్రజల సంక్షేమం గురించి ఆలోచిస్తూ నియోజవర్గంలోని ప్రతి గ్రామాలకి తిరిగి ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రజల నుండి విశేషస్పందన లభిస్తుంది.పేద ప్రజలకు ఏదో ఒక రకంగా చేయూతనందించాలని సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడానికి తన వంతు ఆర్థిక సాయం అందిస్తూ ఎన్నో కార్యక్రమాలు చేపడుతూ...ముందుకు వెళ్తున్నారు. బూసిరెడ్డి పాండురంగారెడ్డి దారెటు అంటూ నియోజకవర్గ ప్రజలనుండి వస్తున్న ప్రశ్న అయితే బూసిరెడ్డి పాండురంగారెడ్డి బీజేపీలోకి వెళ్తారా అంటే అవుననే చెపుతున్నారు. బూసిరెడ్డి అభిమానులు బీజేపీ నుండి కాక పోతే ఇండిపెండెంట్ గా నైనా పోటీ చేస్తారని ఆయన అభిమానుల మాట బీజేపీనా, ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తారా అనేది మరికొద్ది రోజులు వేచిచూడాలి.

కొమ్మిడి లక్ష్మారెడ్డిని పరామర్శించిన చెరుపల్లి



నవతెలంగాణ -వలిగొండ రూరల్

మండలంలోని పులిగిల్ల మాజీ సర్పంచ్, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కొమ్మిడి లక్ష్మారెడ్డి ఇటీవల కాలంలో కంటి ఆపరేషన్ చేయించుకున్న సందర్భంగా పులిగిల్ల గ్రామానికి సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా హాజరైన ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీచెరుపల్లి ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొమ్మిడి లక్ష్మారెడ్డి సుదీర్ఘ కాలం పాటు గ్రామ సర్పంచ్ గా సుమారు నాలుగు పర్యాయాలు సేవలు అందించారన్నారు. చిన్నతనంలో సీపీఐ(ఎం)కు ఆకర్షితులై నేటి వరకు నిజాయితీ, నిబద్ధత కలిగిన నాయకుడిగా పని చేస్తున్నారని ఆయన ఆరోగ్యం తొందరగా కోలుకొని ప్రజా ఉద్యమాల్లో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కలకూరి రామచందర్, సిపిఎం మండల కమిటీ సభ్యులు కందడి సత్తిరెడ్డి, వాకిటి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల సమగ్రాభివృద్ధే లక్ష్యం

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి



నవతెలంగాణ- వలిగొండ రూరల్

గ్రామాలను అన్ని హంగులతో సమగ్రాభివృద్ధి పర్చడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని స్థానిక శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని గొల్నే పల్లి యాదవ,ముదిరాజ్, పద్మశాలి, రజక,వడ్డెర సంఘాల కమ్యూనిటీ హాళ్లు సీడీపీ నిధులు 25 లక్షలతో నిర్మించనున్న భవనాల నిర్మాణపనులు ఆయన ప్రారంభించి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్ద పీట వేస్తుందన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వాలు గ్రామాల అభివృద్ధిని గాలికి వదిలేశారని,తెలంగాణా ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక అన్ని కులాల వారిని సమానంగా వ్యవహరిస్తూ సమ న్యాయం చేస్తుందని అన్నారు. గ్రామంలో 140 దళిత కుటుంబాలు ఉండగా అందులో 12 యూనిట్లు మాత్రమే మంజూరయ్యాయని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. నాయకులు కలగజేసుకొని మహిళలకు సర్ది చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నూతి రమేష్, సర్పంచ్ గూడూరు శివశాంత్ రెడ్డి,పైళ్ల రాజవర్ధన్ రెడ్డి, సురకంటి వెంకట్ రెడ్డి,తుమ్మల వెంకట్ రెడ్డి, చిట్టెడి జనార్ధన్ రెడ్డి,గుర్రం లక్ష్మారెడ్డి ,గూడూరు శ్రీధర్ రెడ్డి,ముద్దసాని కిరణ్ రెడ్డి, మొగుళ్ళ శ్రీనివాస్, ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి, ఢిల్లీ మల్లారెడ్డి, లింగస్వామి గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి లు తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం



- రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మెన్ రామకృష్ణారెడ్డి

నవ తెలంగాణ-మోత్కూరు

రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తూ ప్రోత్సహిస్తుందని రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. మోత్కూరు మండలం సదర్శాపురం గ్రామంలో రైతు చిలుకల కోటిలింగం వ్యవసాయ క్షేత్రం 5.20 ఎకరాల్లో ఆదివారం ఆయిల్ ఫామ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగుకు పెద్దపీట వేస్తుందని, ఆయిల్ ఫామ్ సాగును విస్తరించడానికి సబ్సిడీపై రైతులకు మొక్కలు అందజేస్తుందన్నారు. ఆయిల్ ఫామ్ మొక్కలు ఒక్కసారి నాటితే 30 ఏళ్లకు పైగా దిగుబడి వస్తుందని, మొక్కలు నాటిన మూడేళ్ల తర్వాత దిగుబడి ప్రారంభమవుతుందని, అప్పటి వరకు అంతర్ పంటగా పత్తి, కంది లాంటి ఇతర మెట్ట పంటలు పండించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. వాణిజ్య పంట అయిన ఆయిల్ ఫామ్ మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని, తక్కువ పెట్టుబడి, శ్రమతో పంటను సాగు చేయవచ్చన్నారు. ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సహిస్తున్నందున ఆయిల్ ఫామ్ సాగుకు ముందుకు వచ్చే రైతులు డ్రిప్, మొక్కల కోసం డీడీలు కట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు కొండా సోంమల్లు, అడ్డగూడూరు మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, ఆయిల్ ఫెడ్ జిల్లా అధికారి ప్రవీణ్, హార్టికల్చర్ అధికారి సైదులు, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ అధికారి మమత, రైతులు పాల్గొన్నారు.

సమ సమాజ నిర్మాణ కోసం అక్షరాన్ని ఆయుధంగా మార్చుకోవాలి



- ప్రముఖ కవి వడ్లూరి ఆంజనేయరాజు

నవతెలంగాణ -భువనగిరిరూరల్

సమసమాజ నిర్మాణం కోసం కవులు తమ అక్షరాన్ని ఆయుధంగా మలచుకోవాలని ప్రముఖ కవి వడ్లూరి ఆంజనేయ రాజు అన్నారు. ఆదివారం పట్టణ శివారులో గల వివేరా హోటల్ వేదికగా సమరసత నల్లగొండ విభాగ్ ఆధ్వర్యంలో జరిగిన కవి సమ్మేళనం లో ఆయన హాజరై ప్రసంగించారు. కవి సమ్మేళనం లో దాదాపు 40 మంది కవితా గానం చేసారు.ఈ సందర్భంగా చింతా ముత్యాల రావు ,ఉప్పల పద్మ, మండల స్వామి, శీల అవిలేను లను సమరసత సాహిత్య పురస్కారాలతో సత్కరించారు. బండిరాజుల శంకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పోరెడ్డి రంగయ్య, పెసరు లింగారెడ్డి కవులు పాల్గొన్నారు.

కాసుల కక్కుర్తితో...

హరితహారం

- కాకతీయ ఎన్ క్లవ్ లో వందకు పైగా చెట్లు నరికి వేత
- విద్యుత్ తీగల సాకుతో.. చెట్లను అమ్ముకుంటున్న వైనం
- అధికారులు నిర్లక్ష్యం.. ఫిర్యాదు చేసిన పట్టించుకోని వైనం



విద్యుత్ తీగల సాకుతో.. చెట్లను అమ్ముకుంటున్న వైనం

నవతెలంగాణ - నార్కట్‌పల్లి

వనంతోనే జీవనం... పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అనే నినాదాలతో రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షించేందుకు హరితహారం కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలో ప్రతి ఏటా 20వేల మొక్కలు నాటాలని నిబంధనలతో పంచాయతీ పై ఒత్తిడి తెస్తూ పక్కబందిగా అమలు చేస్తున్న తరుణంలో మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామ శివారులో ఉన్న కాకతీయ ఎన్ క్లవ్ ఏర్పడిన కాలనీలో ఆ వెంచర్ యజమానులు వెంచర్ లో మొక్కల పెంపకానికి చేపట్టారు. మొక్కలు పెరిగి చెట్లుగా ఏర్పడి ఆ కాలనీలో హరితహారం మెండుగా అహ్లాదకరమైన వాతావరణ ఏర్పడింది. వెంచర్ నిర్వాహకులు ఆ కాలనీవాసుల కోసం ఏర్పాటుచేసిన విద్యుత్ స్తంభాల కు చెట్లు అడ్డు తగులుతున్నాయని సాకులు చెబుతూ అటవీ శాఖ అధికారుల అనుమతి పొందకుండా చెట్లను పూర్తిస్థాయిలో నరికివేసి ఆ కాలనీ చెందిన కొంతమంది వ్యక్తులు సొమ్ము చేసుకుంటున్నారని అటవీ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



కాసుల కక్కుర్తి తో..హరితం... హరి..

కాకతీయ. ఎన్ క్లవ్ లో ఎటు చూసినా పచ్చని చెట్లు ఉన్నాయి. మార్కెట్లో చెక్కలకు మంచి గిరాకీ ఉండడంతో ఇదే అదునుగా భావించి ఆ కాలనీకి చెందిన కొంతమంది వ్యక్తులు బయట వ్యక్తులతో విడతల వారీగా చెట్లను నరికి కట్టెలను అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. విడతలవారీగా 100కు పైగా చెట్లను నరికి అక్కడే ఎండకు ఎండబెట్టి ఎవరూ లేని సమయంలో ఆటోలో తరలించి సొమ్ము చేసుకుంటున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కాకతీయ ఎన్ క్లవ్ కాలనీలో గుబురుగా చెట్లను పెంపకం చేశారు. కాలనీవాసుల అవసరాల కోసం ఏర్పాటుచేసిన విద్యుత్ స్తంభాలు.అక్కడక్కడ విద్యుత్ స్తంభాల కింద చెట్లు ఉన్నాయి. తరచుగా ఆ తీగలకు చెట్టుకొమ్మలు తగిలి తరచుగా విద్యుత్ కోతలు ఏర్పడుతున్నాయని ఆ కొమ్మలను తొలగిస్తే కరెంటు కోతలు ఉండవని విద్యుత్ అధికారులు పేర్కొన్నారు. ఇది సాకుగా భావించి మొత్తం చెట్లని నరికివేసి అమ్ముకుంటున్నారు.

అధికారులు నిర్లక్ష్యం.. ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదు..

ఆర్ ధనలక్ష్మి, కాలనీవాసి

కాకతీయ ఎన్‌క్లేవ్ కాలనీలో కొంతమంది వ్యక్తులు చెట్లను. విడతల వారీగా కొట్టుకొని అమ్ముకుంటున్నారని ఫారెస్ట్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడంలేదని ఆ కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పచ్చని చెట్లతోనే తమ కు ఆహ్లాదకరమైన వాతావరణ ఉంటుందని ఈ కాలనీలో నివాసం ఉంటున్నామని , కాలనీకి చెందిన కొంతమంది బయట వ్యక్తులతో కలిసి చెట్లను గుత్తాకు ఇచ్చి సొమ్ము చేసుకుంటున్నారని పూర్తి ఆధారాల తో అటవీ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు



- జిల్లాలోని అనేక మండలాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు

నవతెలంగాణ-నేరేడుచర్ల

హైదరాబాద్ తుక్కుగూడ లో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభకు నేరేడుచర్ల మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి, కౌన్సిలర్లు బచ్చలపురి ప్రకాష్ రనపంగ నాగయ్య తాళ్ల చిన్న రామకృష్ణారెడ్డి, పిచ్చిరెడ్డి ,పాండు నాయక్, రామకృష్ణ ,జానీ ,సతీష్ పాల్గొన్నారు.



తిరుమలగిరి: హైదరాబాదు తుక్కుగూడ రాజీవ్ గాంధీ ప్రాంగణం లో ఆదివారం సాయంత్రం జరగనున్న విజయభేరి బహిరంగ సభకు సోనియాగాంధీ హాజరు కనున్న సందర్భంగా తిరుమలగిరి మండల కేంద్రం నుండి 50 వాహనాల భారీ ర్యాలీతో సుమారు 1000 మంది బహిరంగ సభకు తరలి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు.

పాలకీడ: రాష్ట్ర రాజధాని తుక్కుగూడ లో జరుగుతున్న కాంగ్రెస్ సభ కు పాలకవీడు మండలం నుంచి ఆ పార్టీ కార్యకర్తలు, అభిమానులు నాయకులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచన మేరకు, మండలం నుండి అత్యధికంగా పార్టీ క్యాడర్ హాజరయ్యామని, ఆ పార్టీ మండల అధ్యక్షుడు సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి భూక్యా గోపాల్ నాయక్,జడ్పిటిసి మాలోత్ బుజ్జి మోతిలాల్ నాయక్, డిసిసి ప్రధాన కార్యదర్శి బైరెడ్డి జితేందర్ రెడ్డి, ఎంపిటిసిల ఫోరమ్ మండల అధ్యక్షులు మీసాల ఉపేందర్, ఎంపిటిసి రమవత్ కవిత నీమా నాయక్,నాయకులు దేవులపల్లి జనార్ధన చారి, మీసాల రాజశేఖర్,మామిడి సురేష్,శ్రీకాంత్, మీసాల విజయ్,సంతోష్,ఏసు, బుర్రి వెంకయ్య,తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి: కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్దన్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ విజయభేరి సభకు కాంగ్రెస్ శ్రేణులు భారీగా బయలుదేరి వెళ్లారు. మాట్లాడారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్రంలో నియంతృత్వ పాలన కొనసాగుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేసే పథకాలు 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ ఏకకాలంలో రెండు లక్షల రైతు రుణమాఫీ మొదటి ఏడాదిలో రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ఎస్సీ ఎస్టీలకు 12 లక్షల ఆర్థిక సహాయం ఇందిరమ్మ ఇండ్ల కోసం ఐదు లక్షల ఆర్థిక సహాయం బిపిఎల్ కుటుంబాల మహిళలకు నెలకు 3000 ఆర్థిక సహాయం అమలు చేయనున్నట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మిట్టగడుపుల అనోక్, కుంచాల ప్రవీణ్ రెడ్డి, వెలిశాల శేఖర్, వీరబోయిన రమేష్, గుర్రం రమేష్, ప్రభాకర్, అనిల్,మహేష్ ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్: మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల నుండి మండల పార్టీ అధ్యక్షుడు తూముల సురేష్ రావు, గ్రామశాఖ అధ్యక్షులు నారాయణ ప్రవీణ్ రెడ్డి, గజ్జల సైదిరెడ్డి, ఒగ్గు దేవయ్య, నాయకులు దాచేపల్లి భరత్, జుకురి గాంధీల ఆధ్వర్యంలో కాంగ్రెస్ విజయ భేరి సభకు భారీగా తరలి వెళ్ళారు. వెళ్లినవారిలో ఒగ్గు రవి, ఒగ్గు నాగయ్య, కొండేటి గోపి, ఒగ్గు శ్రీకాంత్, ఒగ్గు బిక్షం, మచ్చ నాగరాజు, ఒగ్గు శ్రీనాథ్, ఒగ్గు అజయ్ ఉన్నారు.

అనంతగిరి: కాంగ్రెస్ బహిరంగ సభకు మండలం నుండి భారీగా కాంగ్రెస్ శ్రేణులు తరలి వెళ్లారని ఆ పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వెళ్లినవారిలో మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బానోతు బాబు నాయక్, వైస్ ఎంపీపీ ధరవత్ రామ, అమీనాబాద్ సర్పంచి ముత్తినేని కోటేశ్వరరావు, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నెల్లూరి వినయ్, పలువురు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామశాఖ అధ్యక్షులు, వార్డు మెంబర్లు ఉన్నట్టుగా తెలిపారు.

మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛత ప్రతిజ్ఞ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

స్వచ్ఛతా హాయ్ సేవ, ఇండియన్ స్వచ్ఛతా లీగ్ 2.0 కార్యక్రమంలో భాగంగా ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛతా ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నుండి క్లాక్ టవర్ కూడలి వరకు స్వచ్ఛత ర్యాలీ నిర్వహించారు. ఆ తర్వాత ఛాయా సోమేశ్వర ఆలయంలో క్లీనెస్ డ్రైవ్, వాటర్ బాడీ క్లీనెస్ డ్రైవ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కేవీ.రమణాచారి, టెం కెప్టెన్ ముసాబ్ అహ్మద్, టీం బ్రాండ్ అంబాసిడర్ సురేష్ గుప్తా, పాఠశాల విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సేవకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

చండూరు : స్వచ్ఛ భారత్ దివస్ మీతో మేము సైతం మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న స్వచ్ఛ భారత్ దివస్ స్వచ్ఛత హై సేవ 2023 ఇండియన్ స్వచ్ఛత లీగ్, సఫాయి మిత్ర సురక్ష షివిర్ సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 02 వరకు జరగనున్న కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్ పర్సన్ "తోకల చంద్రకళ వెంకన్న" మున్సిపల్ కమీషనర్ " ఎండీ. ఖాజా మొయిజుద్దిన్", పలకవర్గం ఆదివారం ర్యాలీ నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడారు. మున్సిపల్ కార్యాలయము లో పతాకావిష్కరణ చేపట్టి ఇందిరా గాంధీ విగ్రహం నుండి ఎస్బిఐ బ్యాంక్ వరకు చెత్త సేకరణ, స్వచ్ఛత ప్లేడ్జ్, స్వచ్ఛత రన్ చేశారు. ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దోటి సుజాత వెంకటేష్, కౌన్సిలర్స్ కోడి వెంకన్న , మంచుకొండ కీర్తిసంజయ్ , కొన్రెడ్డి యాదయ్య ,తోకల వెంకన్న , గుంటి వెంకటేశం కో ఆప్షన్ సభ్యులు ఎండి . ముజీహీద్, శ్రీమతి సయ్యద్ ఖైరుబేగంవాహిద్ , మున్సిపల్ మేనేజర్ పి. ప్రభాకర్, జూనియర్ అసిస్టెంట్ ఆర్. అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

విజయ కుటుంబ సభ్యులకు పరామర్శ

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

మండలంలోని సీతల తండాలో నాలుగు రోజుల క్రితం ఇస్లావత్ విజయ అనే మహిళ విషజ్వరంతో మరణించింది. విషయాన్ని తెలుసుకొన్న నాగార్జునసాగర్ బీజేపీ కాంటెస్ట్ ఎమ్మెల్యే కంకణాల నివేదిత రెడ్డి ఆదివారం మృతురాలి కుటుంబం సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ తిరుమలగిరి మండల అధ్యక్షులు పాండు నాయక్, శ్రీను, గణేష్, ప్రవీణ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవ తెలంగాణ-నార్కట్‌పల్లి

1961–62 , నల్లగొండ మల్టీపర్పస్ ఉన్నత పాఠశాల నందువిద్యనభ్యసించిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం మండల కేంద్రంలోని డోకూరి గార్డెన్స్ నందు అలనాటి తీపి జ్ఞాపకాల మధ్య జరిగింది. 62 సంవత్సరాల క్రితం 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఒకే చోట సమావేశమై చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ప్రస్తుత సమాజం అలనాటి రోజులు గురించి మాట్లాడుకోవడం ప్రధానంగా సాగింది. ఈ కార్యక్రమ నిర్వాహకుడు డోకూరు శ్రీనివాసరెడ్డి, ముఖ్య అధితి కరన్మోహన్రెడ్డి పూర్వ విద్యార్థులసమక్షములో పూర్వ విద్యార్థులు తమ తమ గత జ్ఞాపకాలు అనుభవాలను గుర్తు చేసుకొన్నారు. మొదటి సమావేశము 2005వ సంవత్సరముసెప్టెంబరు 25వ తేదీన కరన్ మోహన్ రెడ్డి నిర్వహణలో నిర్వహించుచున్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

నవతెలంగాణ-నకిరేకల్

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని జెడ్పీటీసీ మాద ధనలక్ష్మి నగేష్‌గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఆరుగురు లబ్ధిదారులకు రూ. లక్షా 50 వేల విలువచేసే సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, నాయకులు నోముల కేశవరాజు, పేర్ల కృష్ణ కాంత్, వలిశెట్టి శ్రీనివాస్, రాచకొండ సునీల్, ఏకుల విజయ్ కుమార్, నడికుడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జాతీయ సమైక్యత దినోత్సవం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అపూర్వరావు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జాతీయ జండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో...

నల్లగొండ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ. రమణ చారి, మున్సిపల్ కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో...

జాతీయ సమైక్యత దినోత్సవ సందర్భంగా వీటి కాలనీలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సమైక్యత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, రాష్ట్ర పార్టీ కార్యదర్శి నిరంజన్ వలి, మార్కెట్ కమిటీ చైర్మన్ చీర పంకజ్‌యాదవ్, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, కల్లు గీతా కార్మిక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ బొర్ర సుధాకర్, అభిమన్యు శ్రీనివాస్, బక్క పిచ్చయ్య, మాలే శరణ్య రెడ్డి,కొండూరు సత్యనారాయణ, ప్రైనం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయంలో...

జిల్లా టీడీపీ కార్యాలయంలో తెలంగాణ విలీన దినోత్సవం సందర్భంగా నల్గొండ పార్లమెంట్ అధ్యక్షులు కసిరెడ్డి శేఖర్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ ఉపాధ్యక్షులు,



దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జి వస్కుల కృష్ణయ్య, నల్గొండ ప్రధాన కార్యదర్శి, హుజుర్నగర్ నియోజకవర్గ ఇంచార్జి మండవ వెంకటేశ్వర్లు గౌడ్, సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జి నాతల్ల రాంరెడ్డి, నల్గొండ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి దారావత్ వెంకన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : తెలంగాణ ప్రజలు జాతీయ సమైక్యతకు చిహ్నం అని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా శాసన సభ్యులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఓ శ్రీరాములు, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, వైస్ చైర్మన్ రహత్ అలీ,కమిషనర్ వెంకటయ్య, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,బొడ్డుపల్లి కృష్ణ,చిత్రం ప్రదీప్,పొట్ట మధు, సత్తార్, తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : జాతీయ సమైక్యత దినోత్సవంను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డీవో చెన్నయ్య మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ నూకల సరళ హనుమంత రెడ్డి ఆయా ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండాను ఎగురవేశారు.

తెలంగాణ రాజ్యం దేశంలో విలీనమైన సందర్భంగా జరిగిన సంఘటనలను గుర్తు చేశారు. తెలంగాణకు నైజాం నవాబు నుండి స్వాతంత్రం వచ్చిందని తెలిపారు. ఆనాడు జరిగిన పోరాటాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అగ్రోస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింత రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, కౌన్సిలర్లు సర్పంచులు ఎంపీపీలు, జడ్పీటీసీలు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

తిరుమలగిరి సాగర్ : మండల కేంద్రంలో జాతీయ



సమైక్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జాతీయ సమైక్య దినోత్సవం సందర్భంగా ఎంఆర్ఓ కార్యాలయంలో నాయబ్ తహసీల్దార్ మల్లికార్జున్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపిపి ఆంగోత్ భగవాన్ నాయక్, పోలీసుల స్టేషన్లో ఎస్ఐ సురేష్ ,బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద మండల పార్టీ అధ్యక్షుడు పిడిగం నాగయ్య, రైతు వేదిక వద్ద ఏఓ జానకి రాములు జాతీయ జండాలను ఎగుర వేశారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ అస్గర్ అలి, గ్రామ పార్టీ అధ్యక్షుడు శాగం అంజిరెడ్డి ,ప్రధాన కార్యదర్శి తిరుమల్ ,మహిళా అధ్యక్షురాలు జంగాల లక్ష్మమ్మ ,పిఏసిఎస్ డైరెక్టర్ ఆవుల నాసర్ రెడ్డి ,దేవస్థాన కమిటీ చైర్మన్ నాగిండ్ల వెంకట్ రెడ్డి ,శాగం కోటి రెడ్డి ,ఆయా కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

నవతెలంగాణ-నకిరేకల్



పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం నకిరేకల్ పట్టణంలోని మెయిన్ సెంటర్‌లో పచ్చ నకిరేకల్–స్వచ్ఛ నకిరేకల్ కార్యక్రమంలో భాగంగా సైకిల్ ర్యాలీ, స్వచ్ఛత క్యాంపెనింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజలందరూ పర్యావరణహిత జీవన విధానాన్ని అలవర్చుకోవాలని కోరారు. వినాయక చవితి సందర్భంగా మట్టి విగ్రహాలను వినియోగించి వాతావరణ కాలుష్యం నుండి జన వనరులను కాపాడాలని కోరారు. అనంతరం చేతి సంచి, స్టీల్ బాక్స్ తో వచ్చిన చికెన్ వినియోగదారులకు డిస్కౌంట్ ఇచ్చేందుకు ముందుకు వచ్చిన యజమానులు కనుకుంట్ల సంజీవరెడ్డి, కొండ వెంకన్న గౌడ్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, జెడ్పిటిసి మాద ధనలక్ష్మి నగేష్ గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్ రావు, మునిసిపల్ కమిషనర్ బాలాజీ పురపాలిక బ్రాండ్ అంబాసిడర్ కనుకుంట్ల విద్యాసాగర్ రెడ్డి జెవివి బాధ్యులు వంటపాక నగేష్, వాలిగొండ వెంకటేశ్వర్లు, కె. సుధీర్ రెడ్డి, పర్యావరణ పరిరక్షణ వేదిక బాధ్యులు బిజినేపల్లి శ్రీనివాసరావు, రాపోలు రవి, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు గంగాధరి భద్రయ్య, థామస్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఐలమ్మ ఆశయ కోసం అడుగులు వేయాలి

నవతెలంగాణ-మునుగోడు



భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటంలో దొరలపై తిరుగుబాటు చేసిన తెలంగాణ సాయుధ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ బహుజన ఆత్మగౌరవానికి ప్రతీక అని ఆమె ఆశయ సాధన కోసం బడుగు బలహీన వర్గాల ప్రజలు అడుగులు వేయాలని నారబోయిన రవి ముదిరాజ్, వట్టికోటి శేఖర్, బూడిద లింగయ్య యాదవ్ అన్నారు. ఆదివారం మునుగోడు మండలంలోని పలివెల గ్రామంలో రజక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్ట భూమి పూజ చేశారు. విగ్రహ దాతగా వట్టికోటి శేఖర్, చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్ట కోసం తన వంతు సహాయంగా, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నారబోయిన రవి ముదిరాజ్ రూ.25వేలు, బీసీ సంక్షేమ సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు బూడిద లింగయ్య యాదవ్ రూ.25 వేలు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ గజ్జల బాలరాజు, పలివెల ఎంపిటిసి చెరుకు కృష్ణయ్య, వైస్ ఎంపీపీ అనంత స్వామి గౌడ్,ఎలక్ట్రికల్ డి ఈ ఈ శంకరయ్య, కల్వకుంట్ల సర్పంచ్ పగిళ్ల బిక్షమయ్య, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు పాలకూరి కిరణ్ గౌడ్, బీసీ యోజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ, డోలు దెబ్బ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాల్గ యాదయ్య, నీలికంటి రాఘవేందర్ యాదవ్,రజక సంఘం మండల అధ్యక్షులు బాతరాజు సత్తయ్య,రజక సంఘం నాయకులు బంగారు రవి, ఆర్ఎంపీ డాక్టర్ల సంఘం మండల అధ్యక్షులు చంద్రశేఖర్ , పగిళ్ల బిక్షమయ్య, తదితరులు పాల్గొన్నారు.

భారీ బహిరంగ సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్



కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన తుక్కుగూడలో జరుగు భారీ బహిరంగ సభకు తిరుమలగిరి సాగర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ గా తరలి వెళ్ళినారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు రమావత్ కృష్ణ నాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్, మండల నాయకులు జరుపుల శౌరి నాయక్, మేరావత్ నాగేందర్ నాయక్, హచ్చు నాయక్, బూడిద కొండల్, బిచ్చాలు నాయక్, బిక్కు నాయక్, రంగసాయి, హనుమ, శ్రీను, దస్రు, రాజు, జబ్బార్, శ్రీరాములు, మోతి, శర్మన్,సైదా రావు, తార సింగ్, రాములు తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్ : హైదరాబాద్ తుక్కుగూడలో జరిగే సోనియా గాంధీ విజయభేరి బహిరంగ సభకు ఆదివారం నకిరేకల్ నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు తరలి వెళ్లారు. ఈ జాతాను టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి చైద రవీందర్ జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సభకు నకిరేకల్ నియోజకవర్గం నుండి సుమారు 600 వాహనాలలో జనాన్ని తరలిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రతినిధి నకిరేకంటి ఏసు పాదం, మహిళా కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రెటరీ గాజుల సుకన్య, సీనియర్ నాయకులు నూకల రఘునందన్ రెడ్డి, దుబ్బాక యాదగిరి రెడ్డి, సందినేని వెంకటేశ్వర్‌రావు, నాయకులు నూకల రంగారెడ్డి, సామ రవీందర్‌రెడ్డి, గునకంటి రాజుగౌడ్, గుండా జలేందర్ రెడ్డి, దేవిక, దీకొండ ధనమ్మ పాల్గొన్నారు.

మర్రిగూడ : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ గ్రామం రాజీవ్ గాంధీ ప్రాంగణంలో ఆదివారం జరిగే కాంగ్రెస్ విజయభేరి సభకు మండలం నుండి కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. సభకు తరలిన వారిలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముద్దం నరసింహ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నక్క తిరుపతయ్య, ఉపాధ్యక్షులు వెన్నమనేని సుధాకర్ రావు, ప్రధాన కార్యదర్శి సిద్దాపురం జంగయ్య, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ సిరిపంగి శ్రీనివాస్, శ్రీను నాయక్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బేత వెంకటేష్ యాదవ్,ఎండి వహీద్,వలు గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు, ఉన్నారు.

నార్కట్‌పల్లి : హైదరాబాదులో మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో టిపిసిసి ప్రతిష్టాత్మకంగా. ఆదివారం నిర్వహిస్తున్న విజయ భేరి సభకు. ఏఐసీసీ సభ్యులు ,భువనగిరి పార్లమెంట్ సభ్యులు స్టార్ క్యాంపెనర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి నాయకత్వంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య నాయకత్వంలో మండల పరిధిలోని అన్ని గ్రామాల నుండి 60 డీసీఎం వాహనాల్లో కార్లలో కాంగ్రెస్ కార్యకర్తలు 4000 మంది హైదరాబాదు సభకు బయలుదేరారు.



గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ప్రజలు గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని కొడమల్లపల్లి ఎస్సై వీరబాబు అన్నారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసేటటువంటి ఆయా మండపాల నిర్వాహకులకు సూచనలు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాలలో వినాయకుని మండపం ఏర్పాటు చేసుకునేటటువంటి ప్రతి నిర్వాహకుడు కూడా తప్పనిసరిగా పోలీస్ పోర్టల్ నందు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా శాంతి భద్రత పరిరక్షణకు భంగం కలిగించకుండా ప్రశాంతంగా నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వినాయక మండపాల నిర్వహకులు, రాజకీయ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



పెండింగ్ వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ-మాడుగులపల్లి

మండల వ్యాప్తంగా ఉన్న గ్రామపంచాయతీ కార్మికులందరి పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని ఎంపీడీవో జితేందర్‌రెడ్డికి కార్యాలయంలో శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి లేదంటే మరో ఉద్యమానికి నాంది పలికిన వారవుతారు కాబట్టి వారి సమస్యలను పరిష్కరించాలి అని అన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ అధ్యక్షులు నరసయ్య, జానయ్య, రాజశేఖర్ రెడ్డి, వెంకటయ్య రవి, వేములపల్లి సిఐటియు మండల కన్వీనర్ కోడి రెక్క వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


నార్కట్‌పల్లి

విశ్వకర్మ జయంతి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

సృష్టిలో ఉన్న సకల కళలకు ఆరాధ్య దైవం శ్రీమద్విరాట్ విశ్వకర్మ భగవానుడని విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు కొండోజ కృష్ణామాచారి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రతిష్టాత్మచార్యయులు భేతోజు సత్యనారాయణ సిద్ధంతి వ్యవస్థాపకులు పెందోట సోము చైర్మన్ చోల్లేటి బ్రహ్మాచారి, చైర్ చైర్మన్ రమేష్ ప్రధాన కార్యదర్శి చోల్లేటి శ్రీనివాస్, ఆర్థిక కార్యదర్శి గడగోదు సత్యనారాయణ ధర్మకర్తలు వినోద్,ఆలయ అర్చకులు ఉత్తర పల్లి అనంతచార్యులు,ధర్మకర్తలు, పెందోట బిక్షమాచారి, రామోజు తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : నకిరేకల్ పట్టణ కార్పెంటర్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా విశ్వకర్మ జయంతిని నిర్వహించారు. స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద మెయిన్ సెంటర్ లో జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మురారి శెట్టి ఉమారాణి కృష్ణమూర్తి ,పట్టణ కార్పెంటర్స్ అధ్యక్షులు మోపూరి చంద్రమౌళి,బ్రహ్మంగారి గుడి అధ్యక్షులు కంచర్ల బ్రహ్మాచారి , స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు చింతోజు నవీన్ కుమార్ నాయకులు.లక్ష్మయ్య, నరసింహ చారి , ధనుంజయ్య , నాగార్జున చారి , , విశ్వజ్ఞాచారి. వెంకటాచారి , నరసింహచారి, మహేంద్ర చారి ,సతీష్ కుమార్ ,బ్రహ్మాచారి, సైదాచారి ఉపేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

విజయబేరి సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

హైదరాబాదులోని మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ విజయభేరి బహిరంగ సభకు సామాజికవేత్త మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) ఆధ్వర్యంలో భారీ జన సమీకరణతో ఆదివారం వేలాదిగా విజయభేరికి కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు, బీఎల్ఆర్ బ్రదర్స్ కదిలారు. మిర్యాలగూడనియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు కాంగ్రెస్ శ్రేణులు, బీఎల్ఆర్ బ్రదర్స్‌తో పాటు అభిమానులు పల్లె పల్లె నుంచి విజయభేరి బహిరంగ సభకు తరలి వెళ్లడంతో కాంగ్రెస్‌లో నూతన ఉత్తేజం నెలకొంది.

అపూర్వ స్పందన పై కాంగ్రెస్ నేత బీఎల్ఆర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రదాత తల్లి సోనియమ్మ రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందన్నారు. జరగనున్న ఎన్నికలో మిర్యాలగూడలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేసి సత్తా చాటుదామన్నారు. ఆయన వెంట డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, కొమ్ము శ్రీనివాస్, జానీ రామకృష్ణ లలితా, నాగలక్ష్మి,, కాంగ్రెస్ పార్టీ వార్డు ఇన్చార్జులు మోయి జ్, అబ్దుల్లా, మస్తాన్, శ్రీనివాస్ పాదూరి ప్రసాద్, సర్పంచ్ అంజిరెడ్డి తోపాటు ఎంపిటిసి బెజ్జం సాయితోపాటు నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ శ్రేణులు, బిఎల్ఆర్ బ్రదర్స్ భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంప్ (రాజీవ్ గాంధీ) స్టేడియం నుంచి భారీ సంఖ్యలో కార్లు, జీపులు, బస్సులతో శకుంతల టాకీస్, ఆర్టీసీ బస్టాండ్, రాజీవ్ చౌక్ మీదుగా రాంచంద్ర గూడెం ఎక్స్ రోడ్ నుంచి హైదరాబాద్ వైపు వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు.


మిర్యాలగూడ

నాంపల్లి : హైదరాబాద్ సమీపంలో తుక్కుగూడలో ఆదివారం జరిగిన కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభకు నాంపల్లి మండలం నుండి సుమారు 20 వాహనాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో మండల పార్టీ అధ్యక్షుడు కొమ్ము బిక్షం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ గఫార్, దామెర యాదగిరి, పానగంటి వెంకటయ్య, మంటిపల్లి యాదయ్య, ఎస్.కె చాంద్ పాషా, నాంపల్లి సంజీవ, ఎదుల్ల కోటి తదితరులు ఉన్నారు.

మునుగోడు : గత 9 సంవత్సరాలుగా కేంద్రంలో బిజెపి , రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రజా సమస్యలను విస్మరించి పరిపాలన కొనసాగించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజయభేరి సభతో శరమగీతం పాడి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురికి నరసింహ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం హైదరాబాదులో నిర్వహించే విజయభేరి సభకు మునుగోడు మండలం నుండి వందలాదిమంది కాంగ్రెస్ కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి , పట్టణ అధ్యక్షుడ యసరాని దినేష్ , మాజీ సర్పంచ్ నిమ్మల స్వామి , మరయ్య , దాసరి వెంకటేష్ , ముచ్చ పోతుల కొయ్యడి , మధు , వెంకన్న , సిద్ధ గొని దశరథ , బోయ జనగాం , వెంకన్న, బోయపెల్లి శ్రీను , దాసరి గోవర్ధన్త తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : చిట్యాల మండలం సుంకెనపల్లి ,గుండ్రాంపల్లి , ఏపూర్ , పెరెపల్లి ,పిట్టంపల్లి , వెలిమినేడు ,పెదకాపర్తి , చినకాపర్తి ,తాల్లవెల్లెంల ,ఎలికట్ట ,ఉరుమడ్ల ,వనిపాకల ,వట్టిమర్తి ,నెరడ గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ సోనియాగాంధీ పాల్గొనే విజయభేరి భారీ బహిరంగ సభకు భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నాయకత్వంలో ,చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నర్సింహా ఆధ్వర్యంలో పలు వాహనాలలో భారీ సంఖ్యలో వెళ్లిన చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ,చిట్యాల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తరలివెళ్లారు.

నల్లగొండ కలెక్టరేట్ : తుక్కుగూడలో ఆదివారం జరగనున్న కాంగ్రెస్ విజయబెరి బహిరంగ సభకు నల్లగొండ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అభిమానులు, పార్టీ శ్రేణులు ఎన్జీ కళాశాల నుండి భారీ వాహన ర్యాలీ తీసి, డీజే పాటలతో డ్యాన్సులు చేస్తూ బహిరంగ సభకు బయలుదేరారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి,జడ్పిటిసి వంగూరు లక్ష్మయ్య,పలురు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.


నకిరేకల్

జాతీయ సమైక్యత దినోత్సవం

నవతెలంగాణ-చిట్యాల టౌన్

జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా చిట్యాల పట్టణంలో తహసిల్దార్ కార్యాలయం ముందు తాసిల్దార్ దశరథ, ఎంపిడిఓ కార్యాలయం ముందు ఎంపీపీ కొలను సునీత వెంకటేష్,పోలిస్ స్టేషన్, లో ఎస్సై రవికుమార్ ,వ్యవసాయ మార్కెట్ ప్రభుత్వ కార్యాలయ ఆవరణలలోఆయా సంబంధిత అధికారులు జాతీయ జెండాను. మున్సిపల్ కార్యాలయం ముందు మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, జాతీయ జెండాను ఆవిష్కరించారు.

నకిరేకల్ : ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్‌గా నిలుస్తుందని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. ఆదివారం తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం పురస్కరించుకుని క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాద ధనలక్ష్మి నగేష్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ మురారి శెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, బీఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

జాతీయ సమైక్యత వేడుకల సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలు విద్యాసంస్థలలో జాతీయ జెండాలను ఎగురవేశారు. మున్సపల్ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ,ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు, మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి ఎగురవేశారు. ఈ కార్యక్రమాలలో జడ్పిటిసి మాద ధనలక్ష్మి నగేష్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, ఎంపీడీవో అం డాలు, ఎంపీ ఓ నాగలక్ష్మి, ఏపీఓ రమణయ్య, కమీషనర్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మర్రిగూడ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆదివారం తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జే.వెంకటేశ్వరరావు, ఎంఈఓ గురువారావు, సూపరిండెంట్ సయ్యద్ యాకూబ్, ఏపీఓ వెంకటేశం, ఏపీఎం సంకు హరి, ఏవో హేమలత, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-మర్రిగూడ

గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిబంధనలు పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని లేనిచో కఠిన చర్యలు తప్పవని ఎస్సై రంగారెడ్డి అన్నారు.ఆదివారం మర్రిగూడ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో మండలంలోని వివిధ గ్రామాలలో వినాయక మండపాల నిర్వాహకులతో కౌన్సిలింగ్ సమావేశం ఏర్పాటు చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. మండపాల ఏర్పాటుకు వివిధ శాఖల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.మండపాల వద్ద ఎలాంటి చట్ట విరుద్ధమైన చర్యలకు పాల్పడిన పూర్తి బాధ్యత మండపాల నిర్వాహకుల పైనే ఉంటుందన్నారు. మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని,అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 కు సమాచారం ఇవ్వాలన్నారు.బాధ్యతగా మీరు ఉత్సవాలు జరుపుకోవాలని భద్రత మేము కల్పిస్తామని తెలిపారు.భక్తిశ్రద్ధలతో పూజలు చేసుకొని, అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా నిమజ్జనం పూర్తి చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఏఎస్ఐ,పోలీస్ సిబ్బంది ,తదితరులు, పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-మర్రిగూడ



ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందిన మర్రిగూడ మండలం శివన్నగూడ గ్రామానికి చెందిన ఆకుల యాదయ్యకు మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి చొరవతో మంజూరైన రూ. 60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆదివారం బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్ ఆధ్వర్యంలో బాధితుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల యాదగిరి రెడ్డి, ముడిగ నరసింహ, సుంకరి మల్లేష్ గౌడ్, జాల వెంకటేష్, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల వారోత్సవాలు



నవతెలంగాణ-మాడుగులపల్లి

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆదివారం మండల కేంద్రంలో వీర తెలంగాణ రైతాంగ అమరవీరుల వారోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరణం బొజ్జయ్య, దేవి రెడ్డి నర్సిరెడ్డి, ఇటిక్యాల లింగారెడ్డి, రంగారెడ్డి, గడ్డం రాంరెడ్డి, ముదిరెడ్డి లింగారెడ్డి, కట్ట లింగారెడ్డి, నగిరి నరసింహ, సీపీఐ(ఎం) మండల సహాయ కార్యదర్శి పుల్లెంల శ్రీకర్, సీనియర్ నాయకులు అశోక్ రెడ్డి, నగిరి కృష్ణయ్య, మల్లారెడ్డి, సిఐటియు నాయకులు బొంగర్లఎల్లయ్య, రైతు సంఘం మండల అధ్యక్షులు కొంచెం వెంకన్న, రాంబాబు, రైతు సంఘం నాయకులు విద్యాసాగర్ రెడ్డి, కర్ణం రవి తదితరులు పాల్గొన్నారు.